Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 32 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 18 జూలై 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

టారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



హంద్రీనీవా నీరు 550 కి.మీ ప్రవహించి చిత్తూరు, కుప్పం వరకు వెళ్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మల్యాల ద్వారా సుమారు 4 టీఎంసీల నీరు తీసుకెళ్లవచ్చు. కృష్ణగిరి, పత్తికొండ, జీడిపల్లి, పీఏబీఆర్, మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి, మదనపల్లె, చిత్తూరుకు నీరిచ్చే అవకాశం వస్తుంది. సమస్య ఎదురైతే సవాలుగా తీసుకొని పనిచేసే మనస్తత్వం నాది. వేరే రాష్ట్రానికి వెళ్తున్న కియాను అనంతపురం తీసుకొచ్చా. 8 నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియాకు నీళ్లిచ్చిన ఘనత మాది. రాయలసీమ రైతు కుటుంబాల్లో మార్పు రావాలనేదే నా లక్ష్యం.

# హంద్రీనీవా ప్రాజెక్టుతో రైతులందరికి మేలు

ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు

రాయలసీమకు నీరివ్వడమే మా లక్ష్యం

సీమ కరువు కాటకాలు తెలిసిన వ్యక్తిని

ఎన్టీఆర్ ఆలోచనలో పుట్టిందే హంద్రీనీవా

గత ఐదేళ్లు జగన్ ఏమీ చేయలేదని విమర్శలు

మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి నీటి విడుదల చేసిన సిఎం చంద్రబాబు

2లో..





2లో..

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఇండోర్ ముందంజ

ఐదు అవార్డులు గెల్చుకున్న ఆంధ్రప్రదేశ్

రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న నారాయణ

## బలూచి లిబరేషన్ దాడులు

వరుస ఘటనలతో పాక్ సైన్యం ఉక్కిరిబిక్కిరి

రెండ్రోజుల్లో 27మంది సైనికుల హతం



2లో..



2లో..

## పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి

ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు

సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

## కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషమే

ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా

కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా

పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా

తుమ్మడిహట్టికోసం మహాసిఎంతో మాట్లాడుతా

కేంద్రమంత్రికిషన్ రెడ్డి లేఖలుకాదు..ప్రణాళికతో రావాలి

అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది

సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి తన సవాల్ కెసిఆర్‌కే తప్ప కెటిఆర్‌కు కాదు విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం



2లో..



2లో..

## లిక్కర్ కేసులో అసలు దోషి జగన్

అందుకే ఎదురుదాడి విమర్శలు

మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి



2లో..

## తిరుమలలో చిరుతల సంచారం

భయాందోళనలో శ్రీవారి భక్తులు



2లో..

## అసత్య ఆరోపణలకు మూల్యం తప్పదు

క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా

సిఎం రేవంత్‌కు కెటిఆర్ ఘాటు హెచ్చరిక

## సచివాలయ పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు

ఆకట్టుకున్న ఊరేగింపు..

డప్పు విన్యాసాలు

సచివాలయం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పలువురు సచివాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది పూజలు నిర్వహించారు. సచివాలయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది.



2లో..

# కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషమే

న్యూఢిల్లీ: కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్ఛంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు-న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి



వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే-టె-డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని

సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు

34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# హంద్రీనీవా ప్రాజెక్టుతో రైతులందరికి మేలు



కర్నూలు: రాయలసీమకు నీరు ఇచ్చానన్న సంతృప్తి ఎప్పటికీ మర్చిపోలేనని సీఎం చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు నీటితో బాగుపడే రైతులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాలలో సీఎం పర్యటించారు. జలహారతి కార్యక్రమంలో భాగంగా మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవాకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. రాయలసీమ కరవు, కష్టాలు, ప్రజల బాధలు నాకు తెలుసు. నేను ఇక్కడే పుట్టాను. ఇక్కడే పెరిగాను. అనంతపురంలో కరవు వస్తే గడ్డి తెచ్చి పశువులను కాపాడిన పార్టీ మాది. రాయదుర్గం ఎడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం. సీమ చరిత్రను తిరగరాయాలని ఎన్టీఆర్ తొలిసారి ఆలోచించారు. హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగుగంగకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. ఆయన ఆశయాలను తెదేపా నెరవేర్చింది. రాయలసీమకు నీరిచ్చాకే చెన్నైకి నీళ్లు ఇస్తానని ఆనాడు ఎన్టీఆర్ చెప్పారు. హంద్రీనీవా నీరు 550 కి.మీ ప్రవహించి చిత్తూరు, కుప్పం వరకు వెళ్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మల్యాల ద్వారా సుమారు 4 టీఎంసీల నీరు తీసుకెళ్లవచ్చు. కృష్ణగిరి, పత్తికొండ, జీడిపల్లి, పీఏబీఆర్, మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి, మదనపల్లె, చిత్తూరుకు నీరిచ్చే అవకాశం వస్తుంది. సమస్య ఎదురైతే సవాలుగా తీసుకొని పనిచేసే మనస్తత్వం నాది. వేరే రాష్ట్రానికి వెళ్తున్న కియాను అనంతపురం తీసుకొచ్చా. 8 నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియాకు నీళ్లిచ్చిన ఘనత మాది. రాయలసీమ రైతు కుటుంబాల్లో మార్పు రావాలనేదే నా లక్ష్యం. తొలి దశలో 1.98 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు వస్తుందని బాబు అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ ఐదేళ్లపాటు- రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాష్ట్రానికి పేరు రావాలని, ప్రజల జీవితాలు బాగుపడాలని నిత్యం కోరుకుంటా. రాయలసీమకు రూ.2 వేల కోట్లు- కూడా వైకాపా ఖర్చు చేయలేదు. హంద్రీనీవాకు కనీసం రూపాయి ఖర్చుపెట్టారా? అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసింది మా ప్రభుత్వమే. మా హయాంలోనే పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, గండికోట వచ్చాయి. నదుల అనుసంధానం జరగాలనేది నా జీవిత ఆశయం. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే కరవు అనే మాటే ఉండదు. ఇప్పుడు రాయలసీమలోని అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. రాయలసీమను రతనాలసీమగా మారుస్తామనే ధైర్యం వచ్చింది. శ్రీశైలం నుంచి ఎస్ఆర్‌బీసీ, ముచ్చుమర్రి, మల్యాల కాల్వలు వస్తాయి. హంద్రీనీవా నుంచి అనంతపురం, పత్తికొండ, గొల్లపల్లికి మరో కాల్వ వెళ్తుంది. గాలేరు-నగరి నుంచి గండికోట, అవుకు, మైలవరానికి నీళ్లు వస్తాయి. శ్రీశైలం నుంచి ప్రారంభమైన నీరు తిరుపతికి వెళ్లే పరిస్థితి వస్తుందని అన్నారు. రాజకీయాలు సమస్యలు ఎప్పుడూ ఉంటాయి. క్లైమోమోర్ మైన్స్ కూడా నన్ను ఏమీ చేయలేకపోయాయి. రాయలసీమ లో అన్ని రకాల వనరులు ఉన్నాయి. మంచి రోడ్లు ఉన్నాయి. ఎక్కడికైనా సులువుగా వెళ్లవచ్చు. వైకాపా హయాంలో ఐదేళ్లపాటు- ఒక్క గుంత కూడా పూడ్చలేదు. రాష్ట్రంలో ఆర్‌అండ్‌బీ రోడ్లను అందంగా మారుస్తాం. చెప్పిన ప్రతిమాట నిలబెట్టు-కుంటు-న్నానా? లేదా? గత ప్రభుత్వం పింఛను రూ. వెయ్యికి పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకుంది. మేం వచ్చాక ఒకేసారి రూ. వెయ్యి పెంచి పింఛను ఇచ్చాం.

## లిక్కర్ కేసులో అసలు దోషి జగన్

నెల్లూరు: ఏపీ లిక్కర్ కేసులో అసలు బాస్ జగనేనని ప్రపంచానికి తెలిసిపోయిందని టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ భయంతోనే జగన్ అతి క్రూర మనస్తత్వంతో వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఘాటు విమర్శలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ డిప్రెషన్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. 'సినిమాల్లో విలన్స్ నరికేయండి.. ఆ నా కొడుకుని అని అంటారు.. నువ్వు కూడా అదే డైలాగ్ చెబుతావా? ఇటువంటి వాళ్లని చూస్తే రాజకీయాల్లోకి ఎందుకొచ్చామా అనిపిస్తుందని అంటూ కామెంట్స్ చేశారు. టీడీపీ ముఖ్య నేతలు ఏమి చేశారని జైళ్లకి పంపారని ప్రశ్నించారు. చంద్రబాబు ఇళ్లు, పార్టీ కార్యాలయంపై దాడులు ఎందుకు చేయించారని నిలదీశారు. జగన్ బుద్ధిమంతుడు.. తాము అరాచకవాదులమా అంటూ ఫైర్ అయ్యారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారని విమర్శించారు. 11 సీట్లతో ప్రజలు ఈడ్చికొట్టారు. అసెంబ్లీకి రావంటావా? రిజైన్ చేయి, మీ ఎమ్మెల్యేలతో రిజైన్ చేయించు. సిట్ కేసులో రూ.3200 కోట్లు ఎక్కడికి పోయాయో చెప్పు అంటూ సోమిరెడ్డి సవాల్ చేశారు. ఇన్ని కేసులు ఉన్నా నోరు మెదపవే. నీ

మద్యం తాగించి 33 మందిని చంపేశావ్? లక్షల మందిని బెడ్ ఎక్కించావ్?' అంటూ జగన్‌పై సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అరాచక పాలన సాగించిన జగన ఇప్పుడు నీతులు పలుకుతున్నారని, మళ్లీ తమదే రాజ్యం అంటూ పోజులు కొడుతున్నారని మండిపడ్డారు. కలలో

కూడా ప్రజాలు జగన్‌ను నమ్మరని అన్నారు.

## పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

హైదరాబాద్: పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు- చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷-లాంట్లు-, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్శించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం,

సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ

సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు.

# అసత్య ఆరోపణలకు మూల్యం తప్పదు

హైదరాబాద్:తనపై అసత్య ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డిపై కేసు వేస్తానని కెటిఆర్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేశారని కేటీఆర్ అన్నారు. దిల్లీలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు.సీఎం క్షమాపణ చెప్పకపోతే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. నాపై ఏదైనా డ్రగ్స్ కేసు నమోదైందా దానితో నాకు సంబంధమున్నట్లు- ఆధారాలున్నాయా దమ్ముంటే బయటపెట్టాలని సీఎంను సవాల్ చేస్తున్నానని అన్నారు. నేరుగా నా ముందు



నిలబడే ధైర్యం లేక చిట్‌చాట్లు చేస్తున్నారు. ఇలా వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సీఎంకు కొత్తకాదు. రేవంత్‌రెడ్డి.. మిమ్మల్ని కోర్టుకు లాగుతా. తప్పుడు ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు. కేటీ-ఆర్‌పై సీఎం చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండించారు. బనకచర్లపై సీఎం అడ్డంగా దొరికారని.. చిట్‌చాట్ పేరుతో తప్పును కప్పిపుచ్చు కునేందుకు యత్నించారని ఆరోపించారు. బనకచర్లపై తాను చేసిన సవాల్‌ను సీఎం రేవంత్ స్వీకరించలేదన్నారు. ఈ అంశంలో ఏపీకి వత్తాసు పలకడాన్ని తప్పుపడుతున్నట్లు- హరీశ్ చెప్పారు.

## తిరుమలలో చిరుతల సంచారం

భయాందోళనలో శ్రీవారి భక్తులు



తిరుమల: గత కొంతకాలంగా తిరుమల శ్రీవారి భక్తులను చిరుత పులులు సంచారం భయాందోళనలకు గురి చేస్తున్నాయి. గత కొంతకాలం గా పలు ప్రాంతాల్లో చిరుత పులులు నడకదారులకు దగ్గర లోనే కనిపించడంతో ఆందో ళనకు గురయ్యారు. తాజాగా మరోసారి అలిపిరి జూ పార్క్‌కు సమీపంలోనే చిరుత సంచరించింది. గురువారం తెల్లవారు జామున 5.30 గంటల ప్రాంతంలో ఫారెస్ట్ విభాగం ఏర్పాటు- చేసిన ఇనుపకంచెను దాటి జూపార్క్ రోడ్డుపైకి వచ్చింది. అక్కడి నుంచి ఓ ప్రైవేటు- కంటి ఆసుపత్రి వరకు చేరుకుంది. రోడ్డుపక్కనే ఉన్న చిరుత పులిని చూసిన భక్తులంతా భయంతో పరుగులు పెట్టారు. పలువురు భక్తులు తమ సెల్‌ఫోన్లలో చిరుత పులిని వీడియో తీశారు. పలువురు భక్తులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. దాంతో వారు అక్కడికి చేరుకొని చిరుత కోసం గాలిస్తున్నారు. చిరుత సంచారం అక్కడ ఉన్న సీసీకెమెరాల్లో రికార్డయినట్లు- తెలుస్తున్నది. చిరుత సంచారం నేపథ్యంలో నడకదారి భక్తులు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు తక్షణం స్పందించి చిరుతను బంధించాలని కోరుతున్నారు. చిరుతలు అటవీ ప్రాంతం నుంచి బయటకు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని భక్తులు టీటీడీ అధికారులను కోరుతున్నారు.

# బలూచి లిబరేషన్ దాడులు

ఇస్లామాబాద్: బలోచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్ సైన్యానికి ఊపిరి సలుపనివ్వడం లేదు.

వరుస దాడులతో విరుచుకు పడుతున్నారు. గత రెండ్రోజుల్లో 27 మంది పాక్ సైనికులను మట్టుపెట్టినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ సంస్థ ఓ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. బీఎల్‌ఏకు చెందిన ఫతే స్క్వాడ్ కలాత్‌లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద సైనికులను తరలిస్తున్న ఓ బస్సును లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. ఇందులో 27 మంది సైనికులు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ బస్సు కరాచీ నుంచి క్వెట్టాకు దళాలను తరలిస్తుండగా ఈ దాడి చోటు-చేసుకొంది. మరో ఘటనలో క్వెట్టాలోని హజారగంజ్‌లో ఐఈడీ పేల్చి మరో ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్‌ఏ వెల్లడించింది. మంగళవారం కలాత్‌లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఈడీ పేల్చి నలుగురు సైనికులను , బుధవారం గుజ్రోకొర్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హత్య చేసినట్లు- బీఎల్‌ఏ ప్రకటించింది. వీరిలో మేజర్ సయిద్ రబ్ నవాజ్ తరీక్ కూడా ఉన్నట్లు- చెప్పింది. సమీపంలోని సైనిక కాన్వాయ్‌ను స్నైపర్లు లక్ష్యంగా చేసుకోవడంతో.. ఆ కాన్వాయ్ అక్కడినుంచి వెళ్లిపోయింది. ఇక ముగ్గురు బీఎల్‌ఏ దళ సభ్యులు చనిపోయినట్లు- వచ్చిన వార్తలను ఖండించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ బలోచ్ రెబల్స్ మొత్తం 286 దాడులు చేశారు. ఈ క్రమంలో



వివిధరకాల వ్యూహాలను అమల్లోకి తెచ్చారు. వీటిల్లో మూడు ఆత్మాహుతి దాడులు ఉన్నాయి. బీఎల్‌ఏ చేసిన మొత్తం దాడుల్లో 700 మందికి పైగా చనిపోయారు. 290 మందిని అదుపులోకి తీసుకొన్నట్లు- బీఎల్‌ఏ చెబుతోంది. ఈ క్రమంలో

133 వాహనాలను లక్షయంగా చేసుకొంది. ఏకంగా ఓ రైలునే హైజాక్ చేసింది. దీంతోపాటు- ఈ ఏడాది మొత్తం 45 వ్యూహాత్మక ప్రాంతాలను పాక్ నుంచి స్వాధీనం చేసుకొన్నట్లు- గణాంకాలు చెబుతున్నాయి.

## స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఇండోర్ ముందంజ



న్యూఢిల్లీ: కేంద్రం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే 2024-25లో ఇండోర్ వరుసగా 8వ సారి అత్యంత పరిశుభ్రమైన నగరంగా నిలిచింది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఐదు అవార్డులు గెల్చుకుంది. స్వచ్ఛ సర్వేక్షన్-2025 అవార్డుల కార్యక్రమంలో ఏపీ నుంచి విజయవాడ, తిరుపతి, గుంటూరు, గ్రేటర్ విశాఖపట్నం (జీవీఎంసీ), రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్లు అవార్డులు దక్కించుకున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ అవార్డులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్ లాల్‌తోపాటు రాష్ట్ర పురపాలక శాఖ అధికారులు, ఆయా కార్పొరేషన్ల అధికారులు పాల్గొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు అందుకోవడం గర్వకారణమని, ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని మంత్రి నారాయణ హృదయ పూర్వకంగా అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ

భారత్ మిషన్‌పై ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించేందుకు ఏపీ సన్నద్ధమవుతోందని, స్వచ్ఛతా కార్యక్రమాలకు ప్రజల సహకారం, అధికారుల అంకితభావం కూడా కీలకమని మంత్రి నారాయణ వెల్లడించారు.

# సచివాలయ పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు

## ఆకట్టుకున్న ఊరేగింపు..డప్పు విన్యాసాలు

హైదరాబాద్: డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం, నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ- ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సచివాలయం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పలువురు సచివాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది పూజలు నిర్వహించారు. సచివాలయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ఈ ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, లావణ్య లత, జనరల్ సెక్రటరీ ప్రేమ్, అదనపు కార్యదర్శి రాము భూక్య, ఆలయ కమిటీ- అధ్యక్షులు శ్రీనివాస రావు తదితరులు హాజరయ్యారు.



ఉత్తేజిత దినపత్రిక



# బుద్ధునితో నా ప్రయాణం నాటకానికి మంచి స్పందన లభించింది - బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి కర్నూలు జిల్లా శాఖ.లి జులై 17 గురువారం**



బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో జులై 16వ తేదీ సాయంత్రం 6 గంటలకు కర్నూలు లోని సి క్యాంపు లో ఉన్న టి జి వి కళాక్షేత్రంలో జరిగిన బుద్ధునితో నా ప్రయాణం అనే బుద్ధ అంబేద్కర్ తెలుగు నాటకానికి భారీ స్పందన లభించింది. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బుద్ధుని, బుద్ధ దమ్మాన్ని ఎందుకు ఉన్నతం భావించాడు. లక్షలమంది ప్రజలను బౌద్ధ దమ్మమ్ వైపు నడిపడానికి కారణం ఈ నాటకం మనకు తెలియజేస్తుంది. జులై 1వ తారీకు నుండి జులై 31 వరకూ ఈ నాటకాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రదర్శించబోతున్నారు. కాగ ఆంధ్ర ప్రదేశ్ లో మొట్టమొదటి ప్రదర్శన కర్నూలు నగరంలో జరిగింది. దీనికి ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు %% హరిబాబు గారుముఖ అతిథిగా పాల్గొని బుద్ధవందనం చెప్పించారు. కర్నూలు జిల్లా గౌరవ అధ్యక్షురాలు నాగమ్మ పూలే జ్యోతి వెలిగించగా , బి.సి సంక్షేమ సంఘం నాయకులు నక్కలమిట్ట శ్రీనివాసులు బుద్ధిని చిత్రపటానికి పూలు సమర్పించారు. సామాజిక ఉద్యమ నాయకులు కొమ్ముపాలెం శ్రీనివాసులు అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేశారు. రెండు గంటల, పది నిమిషాలు ఉన్న ఈ నాటకాని ఆద్యంతం వీక్షించారు. వీక్షకులతో టి జి వి. కళాక్షేత్రం కిక్కిరిసిపోయింది. బి.ఎస్.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ , రాష్ట్ర కార్యదర్శి ఫణి ప్రముఖులు డాక్టర బ్రహ్మారెడ్డి డీఎస్పీ మహబూబ్ భాష , సురేంద్రనాథ్ డాక్టర్ నాగన్న ,కెవిపియస్ ఆనంద్ బాబు, పత్తి ఓబులయ్య. డి శేషయ్య దామోదరం రాధాకృష్ణ , ట్రాన్స్కో డి.ఈ. శివ కుమార్ , డా. హరిప్రసాద్. శేషఫణి , మోసెస్ మొహమ్మద్ మియా , ఆది నారాయణ రెడ్డి ఆర్.టి.సి యూనియన్ రాబర్ట్ , ఓబులయ్యగారు, రామలింగం పి. రంగస్వామి తదితరులు ఈ నాటకాన్ని వీక్షించారని డి బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా కర్నూలు జిల్లా అధ్యక్షులు పుసులూరి చిరంజీవి గారు తెలియజేశారు.

# సర్వసభ్య సమావేశం బి మరోసారి కార్యదర్శిగా ముస్తాక్ అహ్మద్ ఏకగ్రీవం

**ఈ రోజు ఉదయం 13 - 00 గంటలకు రాజేశ్వరి మీటింగ్ హాల్ ఏపీఎస్ఆర్టీసీ పి టీ డీ**



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు జులై 17 గురువారం డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగినది. నూతన డిపో కమిటీ ఎన్నికలో భాగంగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి శ్రీ మద్దిలేటి గారు,జోనల్ కార్యదర్శి శ్రీ M చెన్నారెడ్డి గారు, జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ సత్యనారాయణ గారు, రీజినల్ అధ్యక్షులు శ్రీ N R నాయుడు గారు మరియు రీజినల్ కార్యదర్శి శ్రీ PM D ఇస్మాయిల్ గారు హాజరైనారు. ఈ కార్యక్రమానికి రీజినల్ అధ్యక్షులు శ్రీ N R నాయుడు అధ్యక్షత వహించి నూతన డిపో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డిపో గౌరవ అధ్యక్షులుగా శ్రీ తిక్క రెడ్డి గారిని1.ముఖ్య సలహాదారుడుశ్రీ వై . ఆర్.చంద్రా కండక్టర్,
2. డిపో అధ్యక్షులుశ్రీ ఎస్. ఎం. రఫీక్,
3. వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ టి. గంగన్న ఎల్. హెచ్. 4. డిపో సెక్రటరీ శ్రీ ముస్తాక్ అహమ్మద్ కండక్టర్, 5. గ్యారేజ్ అధ్యక్షులు శ్రీ డి. ఎస్. ఎస్. వలి హెల్పర్ 6. గ్యారేజ్ సెక్రటరీ కె.వి. భాస్కర్ గారాలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .
ఈ కార్యక్రమంలో రెండవ దఫా డిపో సెక్రటరీగా ఎన్నికైనటువంటి ముస్తాక్ అహ్మద్ గారిని ఎమ్మిగనూరులో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# జూలై 20 నుండి 22వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి పవిత్రోత్సవాలు

**తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి, జూలై 17.**



తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు జూలై 20 నుండి 22వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. జూలై 19న సాయంత్రం అంకురార్పణంతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి వేళల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయినా యాత్రీకుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. పవిత్రోత్సవాల్లో భాగంగా మొదటిరోజు
యాగశాలలో పవిత్ర ప్రతిష్ఠ, శయనాధివాసం, రెండో రోజు పవిత్ర సమర్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడో రోజు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. ప్రతి రోజూ ఉదయం స్నపనతిరుమంజనం, సాయంత్రం తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. గృహస్తులు(ఇద్దరు) రూ.500/- చెల్లించి పవిత్రోత్సవాల్లో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, చివరిరోజు ఒక పవిత్రం బహుమానంగా అందజేస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల 17 రోజులు సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన ఒప్పందాలను తక్షణమే అమలు చేయాలని కారుణ్య పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్రవ్యాప్త ఆందోళన

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు జులై 17 గురువారం
పాత మున్సిపల్ ఆఫీసు ముందు నిరసన నిర్లక్ష్యం వహిస్తే పోరాటాలు ఉధృతం చేస్తాం సిఐటియు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా 17 రోజులు పాటు సమస్యల పైన సమ్మె చేశారు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న వాటిని తక్షణమే అమలు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పాత మున్సిపల్ ఆఫీస్ ముందు నిరసన ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కే ఇస్మాయిల్ జి నాగరాజు బి కేసన్న సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు మాట్లాడుతూ 2024 జనవరి 11 వరకు చేసిన 17 రోజులు సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు గ్రాట్యూటీ పెన్షన్ వారసత్వ హక్కు మెడికల్ సెలవులు కారుణ్య పోస్టులు భర్తీ చేస్తామని మున్సిపల్ రాష్ట్ర అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను వీరి సమస్యలను పట్టించుకోవడం లేదని ఎన్నికల సభల్లో సమ్మె శిబిరంలోకి వచ్చి మా పార్టీ అధికారంలోకి వస్తే మిమ్మల్ని రెగ్యులర్ చేస్తా సమాన పనికి సమాన వేతనం ఇస్తాం గ్రాజువిటీ ఇస్తాం పెన్షన్ సౌకర్యం కల్పిస్తాం కారుణ్య పోస్టులు భర్తీ చేస్తాం వారసత్వ హక్కు ఉద్యోగాలు కల్పిస్తాం తదితర అంశాలు సమ్మె శిబిరంలోకి చంద్రబాబునాయుడు ప్రస్తుత సీఎం ప్రస్తుత ఐటి శాఖ మంత్రి లోకేష్ స్థానిక శాసనసభ్యులు జై నాగేశ్వర్ రెడ్డి తదితరులు హామీలు ఇచ్చారని కానీ ఇచ్చిన హామీలను నేటికీ పరిష్కరించకపోగా అప్కాస్ ను రద్దు చేసి కాంట్రాక్టు పద్ధతి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం కార్మికులకు
నష్టం చేస్తుందని అలాగే కూటమి ప్రభుత్వం కార్మికులపై ఎనిమిది గంటల పని విధానం పై మరొక నాలుగు గంటలు పని భారం పెంచారని ఈ అంశాలు పరిష్కారం కై రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా ఎమ్మిగనూరు మున్సిపల్ కార్మికులు పాత ఆఫీసు ముందు నిరసన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు కే రాజా మత్ బి మునీంద్ర నరసోజి ఎస్ వీరేష్ మల్లికార్జున మహేంద్ర మా బి సీను యు లక్ష్మన్న రంగన్న చిదానంద నరేష్ కార్మికులు పాల్గొన్నారు

# ఎరువుల దుకాణాలలో విజిలెన్స్ అధికారులు తనిఖీ



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూలై 17**

సి.బెళగల్ మండలంలోని శివ సాయి ఫర్టిలైజర్స్, కిసాన్ మాల్, ఓం శ్రీ నాగ సాయి ఏజెన్సీ దుకాణాలలో వ్యవసాయ శాఖ మరియు విజిలెన్స్ అండ్ పోస్ట్ మెంట్ అధికారులు ఒంగోలు ఏడిఏ రమేష్ బాబు, కడప విజిలెన్స్ సిఐ వెంకట్ నారాయణ మరియు సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ తో కలిసి ఎరువుల,పురుగుల మందుల దుకాణాలపై ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో శివ సాయి ఫర్టిలైజర్ దుకాణం నందు ఎరువు, పురుగు మందుల నిలువల్లో 2,09,100 రూపాయలు, కిసాన్ మాల్ నందు ఈ పాస్ యంత్రం లో మరియు స్టాక్ రిజిస్టర్ నందు 5,22,093 రూపాయలు, ఓం శ్రీ నాగ సాయి ఏజెన్సీ దుకాణం నందు 1,85,765 రూపాయల స్టాక్లో వ్యత్యాసం కలదని అందుకు సంబంధించిన స్టాకులను అమ్మ రాదని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ రైతులు ఎరువులు, పురుగు మందులు కోనేటప్పుడు తప్పనిసరిగా షాపు యజమాని నుండి రసీదు తీసుకోవాలని తెలిపారు. దుకాణదారులు రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, ఇతరుల కన్నా అధిక ధరలకు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,అలాగే షాపు లైసెన్సును రద్దు చేస్తామని తెలిపారు.

# ఐఓసీఎల్ గ్యాస్ స్టోరేజ్ కేంద్రానికి తిరుమలలో భూమిపూజ

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, జూలై 17.**



టీటీడీ భవిష్యత్ అవసరాల నిమిత్తం తిరుమలలోని ఔటర్ రింగ్ రోడ్డులో 45 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గ్యాస్ స్టోరేజ్ కేంద్ర నిర్మాణానికి గురువారం టీటీడీ ఛైర్మన్ శ్రీ బీ.ఆర్. నాయుడు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా ఐఓసీఎల్ సంస్థ ఎల్పీజీని టీటీడీకి నిరంతరాయంగా సరఫరా చేస్తోందని, ఇకపై 30 సంవత్సరాల పాటు ఎల్పీజీ సరఫరాకు టీటీడీ-ఐఓసీఎల్ ఒప్పందం కుదిరిందని తెలిపారు. రూ.8.13 కోట్ల వ్యయంతో 1.86 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్లాంట్‌ను టీటీడీ-ఐఓసీఎల్ సంయుక్తంగా ఆరు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ గ్యాస్‌ను లడ్డూ ప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీకి వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుల వల్ల టీటీడీకి సంవత్సరానికి రూ.1.5 కోట్ల ఆదా జరుగుతుందని పేర్కొన్నారు.ఐఓసీఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీ వి.సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే తిరుమల డంపింగ్ యార్డు వద్ద రూ.12.05 కోట్ల వ్యయంతో బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రతి రోజు వచ్చే 55 టన్నుల తడి వ్యర్థాలలో 40 టన్నులు ఐఓసీఎల్ ప్లాంటుకు తరలించి రోజుకు 1000 కేజీల బయో గ్యాస్‌ను ఉత్పత్తి చేయనున్నామని తెలియజేశారు.ఈ ప్లాంట్‌లో 45 మెట్రిక్ టన్నుల మౌండెడ్ స్టోరేజ్ వెసల్స్, 1500 కిలోల వేపరైజర్, అగ్నిమాపక యంత్రాంగం, స్ప్రింక్లర్ వ్యవస్థ, రెండు వాటర్ ట్యాంకులు, డీజిల్ జనరేటర్ సెట్, రిమోట్ ఆపరేటింగ్ వాల్వులు, గ్యాస్ లీకేజ్ అలారం, ట్యాంక్ లారీ డికాంటేషన్ వ్యవస్థ, సీసీటీవీ, జీఎంఎస్, టీఎఫ్ఎంఎస్, ఐఎల్ఎస్‌డీ వంటి అత్యాధునిక భద్రతా పరికరాలు ఏర్పాటు చేయనున్నారు.ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ శ్రీ సత్య నారాయణ, ఈఈలు శ్రీ సుబ్రహ్మణ్యం శ్రీ సుధాకర్, డీఈ శ్రీ చంద్రశేఖర్, ఇతర టీటీడీ, ఐఓసీఎల్ అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు తిరుపతి ప్రజలకు అంకితం

**సహచర కార్పొరేటర్లకు , కమిషనర్ గారి నేతృత్వం లోని అధికారులు , సిబ్బందికి అభినందనలు .**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 17**



భారత ప్రభుత్వం ప్రతి ఏటా నగర పాలక సంస్థలకు ఇచ్చే ప్రతిష్టాత్మక అవార్డు “స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు” ను తిరుపతి నగర ప్రజల తరపున అందుకునే అరుదైన గౌరవం దక్కినందుకు గర్వంగా ఉందని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ఒక ప్రకటన లో తెలిపారు.స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక అయిన నేపథ్యంలో నూఢిల్లీలోని విద్యా భవన్ లో భారత రాష్టపతి గారి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, నగరపాలక సంస్థ కమీషనర్ మౌర్య గార్ల తో కలిపి తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా శిరీష అవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా మేయర్ తన స్పందన తెలియజేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని ఈ అవార్డును తిరుపతి నగర ప్రజలకు అంకితం ఇస్తున్నామని తెలిపారు. నాతోటి కార్పొరేటర్లు , కమిషనర్ గారి నాయకత్వంలో అధికారులు సిబ్బంది అవిరాల కృషి ఫలితమే ఈ అవార్డు అని మేయర్ తెలుపుతూ ఈ ప్రయత్నంలో తిరుపతి నగర ప్రజలు అందించిన సహకారం మరువలేను అన్నారు. రాజకీయాలతో సంబంధం లేని ఒక సాధారణ కుటుంబం కు చెందిన నేను ఈ రోజు దేశ రాష్టపతి గారి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఇలాంటి అరుదైన గౌరవం పొందగలిగాను అంటే అది మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారు మహిళలకు , బలహీన వర్గాల వారి కి రాజకీయాలలో ఇచ్చిన ప్రాదాన్యత మాజీ శాసన సభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి గారు నన్ను మేయర్ గా చేయడంతోనే సాధ్యం అయినదని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీవారి పాదాల చెంత నెలకొన్న తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత.. అలాంటి కృషి మనం చేస్తున్నాం కాబట్టే 2020 - 24 కు లిస్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక అయినదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ ప్రోత్సాహంతో మరింత పట్టుదలతో తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యం శ్రీవారి భక్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. 2020 నుంచి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నేడు ఈ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక కావడం జరిగిందని 24 లో రాష్ట ప్రభుత్వం మారినా రాజకీయ ప్రభావం నగరపాలక సంస్థ మీద పడకుండా తగిన
జాగ్రత్తలు తీసుకుని
నగర పరిశుభ్రతను ,
అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని అదే తరహాలో రాబోవు రోజుల్లో కూడా వివాదాలకు అతీతంగా నగరపాలక సంస్థ ను నడిపి ప్రయత్నం మేయర్ గా నావంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.. నగర అభివృద్ధికి ఎప్పటి లాగే నగర పాలక సంస్థ కు టిటిడి, తిరుపతి ఎంపీ గురుమూర్తి గారి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం గారి,ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గారి సలహాలు, సహాయం తీసుకుని తిరుపతి నగర అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళతామని ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు.

# తల్లిదండ్రుల కలలను సాకారం చేయండి - మాజీ ఎమ్మెల్యే కాటసాని

## పాణ్యం సిమెంట్ కళాశాల పునఃప్రారంభం

**బేతంచెర్ల:ఉత్తేజిత ప్రతినిధి:**



విద్యార్థులు కష్టపడి ఇష్టంతో విద్యను అభ్యసిస్తే జీవితంలో ఉన్నత స్థాయి చేరుకుంటారని తల్లితండ్రుల కళలను సాకారం చేయవచ్చని కళాశాల కరస్పాండెంట్ పాణ్యం మాజీ ఎమ్మెల్యే ,వైసిపి జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. గురువారం బేతంచెర్ల పట్టణంలోని పాణ్యం సిమెంట్ జూనియర్ కళాశాల పునః ప్రారంభం కార్యక్రమానికి హాజరై ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులను,గురువులను,పెద్దలను విద్యార్థులు గౌరవించే సంప్రదాయాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయి చేరుకున్నప్పటికీ విద్యను నేర్పిన గురువులను మర్చిపోరాదని అన్నారు.39 సంవత్సరాల క్రితం ఏర్పాటైన కళాశాల ఎంతోమంది విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించి ఉన్నత స్థాయికి చేరుకున్నారని అన్నారు. జిల్లా ఆర్ ఐ ఓ శంకర్ నాయక్ మాట్లాడుతూ పాణ్యం సిమెంట్ జూనియర్ కళాశాలకు వచ్చే ఏడాది నుండి పరీక్షా కేంద్రంగా ఏర్పాటు చేయడానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయంగా రూ.10వేలు చెక్కును ప్రిన్సిపాల్ బాలకృష్ణ అందచేశారు. అనంతరం ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ నేను కూడా కళాశాలకు పూర్వ విద్యార్థినేనాని అన్నారు.గతంలో పనిచేసిన కళాశాల మాజీ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ శర్మ మాట్లాడుతూ గతంలో పాణ్యం సిమెంట్ కళాశాల సిమెంట్ నగర్ లో ఉండేదని విద్యార్థులు లేకపోవడంతో కళాశాలను మూసివేసి సమయంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి మండల విద్యార్థులకు విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో 1996లో బేతంచెర్లలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశారని ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నేడు అన్ని వసతులతో కళాశాలను ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజీ డైరెక్టర్ బాబురెడ్డి,వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మురళీకృష్ణ,మాజీ లెక్చరర్ లు రియజుద్దీన్,శ్రీనివాసులు ,కళాశాల అడ్వైజర్ భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# హంద్రీ నీవా కాలువకు నీటి విడుదల.





**జలహారతి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు.**

**మూడు పంపుల ద్వారా నీటి విడుదల.**

**ఉత్తేజిత ప్రతినిధి. నందికొట్కూరు: జులై 17.**

నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల గ్రామం హెచ్ఎన్ఎస్ఎస్ పంపింగ్ స్టేషన్ మొదటి దశ నుంచి హంద్రీనీవా సుజల స్రవంతి కాల్వకు శ్రీశైలం కృష్ణా జలాలను ఎత్తిపోతల ద్వారా గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీటి విడుదల చేశారు. మల్యాలలోని హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వన్ వద్దకు మధ్యాహ్నం 1.40 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేరుకున్నారు. మంగళ వాయిద్యాలతో ఆహ్వానం పలికి వేదమంత్రాలతో పండితులు ముఖ్యమంత్రి కి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ఎస్ ప్రాజెక్టుకు సంబంధించి జల వనరుల శాఖ అక్కడ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను, ప్రాజెక్టు యొక్క అలైన్మెంట్ ఆయకట్టు, కృష్ణా రివర్ బేసిన్ మ్యాపులను సీఎం తిలకించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే పంపింగ్ స్టేషన్ వ్యూ పాయింట్ నుంచి నీటిని పరిశీలించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పంపింగ్ స్టేషన్ లో స్విచ్ ఆన్ చేసి శ్రీశైలం కృష్ణా జలాలను ఎత్తిపోతల ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు నీటిని విడుదల చేశారు. అనంతరం ప్రాజెక్టు పైకి చేరుకొని మల్యాల ఎత్తిపోతల వద్ద హంద్రీనీవా జలాలకు జలహారతులు ఇచ్చి, రైతుల హర్షద్వానాల మధ్య పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్స్ నుంచి సీమ జిల్లాలకు వివిధ కాల్వలకు.. రిజర్వాయర్లకు విడుదల చేసిన నీటిని సక్రమంగా వినియోగించుకునేలా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని చంద్రబాబు సూచించారు.

ఇరిగేషన్ శాఖ అంటే ప్రాజెక్టులు.. కాల్వలే కాకుండా.. భూగర్భ జలాల వినియోగం

వంటివి కూడా చూసుకోవాలన్నారు. తిరుపతి వద్ద గాలేరు-నగరి, హంద్రీ-నీవా, సోమశిల-స్వర్ణముఖి కలిసేలా ప్రణాళికలు చేసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితోపాటు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండి ఫరూఖ్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ అధిరాజ్ సింగ్, ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గిత్త జయసూర్య, భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గుమ్మనూరు జయరాం, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, జల వనరుల శాఖ సీఈలు ఎస్.కబీర్ భాష, నాగరాజు, టీజీపీ ఎస్ఈ ప్రతాప్, ఇరిగేషన్ ఎస్ఈ పాండురంగయ్య, ఆర్డీవో విశ్వనాథ్, ప్రాజెక్టు ఈఈలు, డిఇలు, నీటి సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తోక జాడిస్తే కత్తిరిస్తా..!







**ఆ భూతాన్ని రాజకీయంగా భూస్థాపితం చేద్దాం..**

**కర్నూల్ కు హైకోర్టు బెంచ్ తెస్తాం.**

**హంద్రీనీవాతో 6 లక్షల ఎకరాలకు సాగునీరు.**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు.**

**మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద మోటార్లు ఆన్ చేసి నీటి విడుదల**

**సీమ అంటే... నీళ్లు, అభివృద్ధి.**

**ఓ పార్టీకి రాయలసీమ అంటే రాజకీయం.**

**ఉత్తేజిత ప్రతినిధి. నందికొట్కూరు. జూలై 17.**

ఓ పార్టీకి రాయలసీమ అంటే రాజకీయం మాత్రమేనని, తనకు మాత్రం రాయలసీమ అంటే నీళ్లు అభివృద్ధి అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం పర్యటించారు. మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద మూడు మోటార్లను ఆన్ చేసి, హంద్రీనీవాకు నీటిని విడుదల చేశారు. వేద మంత్రోచ్చారణల మధ్య కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ప్రభుత్వం మామిడి రైతులకు అండగా నిలుస్తుంటే, చిత్తూరు వెళ్లిరోడ్ల మీద మామిడి కాయలు పోసి కుట్రలు పన్నారు. వివేకా హత్య నెపాన్ని నాపైనే నెట్టారు. ఇకపై నన్ను మోసం చేయలేరు. తోక జాడిస్తే కత్తిరిస్తా. రాయలసీమలో ముఠా కక్షలను తుదము ట్టించాను. సొంత పార్టీ వారినైనా వదిలిపెట్టలేదు. సీమలో ముఠాలు లేకుంటే, ఈ ప్రాంతం దేశంలో అద్భుతమైన అభివృద్ధి సాధిస్తుంది. నక్సలిజం వద్దని చెబితే నన్ను అంతమొందించేందుకు క్లెమోర్ మైన్లు పెట్టారు. అవే నన్ను ఏమీ చేయలేకపోయాయని, వీరెంత అని చంద్రబాబు పేర్కొన్నారు.

**రాయలసీమ డిక్లరేషన్ ను అమలు చేస్తాం.**

లోకేశ్ పాదయాత్రలో రాయలసీమ డిక్లరేషన్ ఇచ్చారని, దానిని అమలు చేస్తామని చంద్రబాబు తెలిపారు. సీమలో గతంలో ఎన్నడూ ఇవ్వనంత ఘన విజయాన్ని, మెజార్టీలను ఇచ్చారు. నేను ఎప్పటికీ మరిచిపోను, ప్రముఖ పరిశ్రమలను రాయలసీమ జిల్లాల్లో ప్రారంభిస్తాం. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీని ప్రారంభించి, దేశానికి అవసరమైన డ్రోన్లను ఇక్కడే తయారు చేస్తాం. కర్నూల్లో హైకోర్టు బెంచ్ తెస్తాం. కడపలో రాయలసీమ స్టీల్ ఫ్యాక్టరీని తెస్తాం. ఇవన్నీ చేయాలంటే ప్రజల సహకారం కావాలి. నేను చాలా చేయాలని అనుకుంటున్నా, కానీ గల్లా పెట్టె ఖాళీగా ఉంది. కష్టపడి ఆదాయాన్ని పెంచి పేదలకు పంచుతా.

నదుల అనుసంధానం జరగాలనేది తన జీవిత ఆశయమని సీఎం చంద్రబాబు తెలిపారు. పోలవరం పూర్తి చేసి నదుల అను సంధానం చేస్తే కరువు మాటే ఉండదు. రాయలసీమకు నీరు ఇచ్చాను అన్న తృప్తి ఎన్నటికీ మర్చిపోలేను. నేను ఇక్కడే పుట్టాను ఇక్కడే పెరిగాను. రాయలసీమ కడువు కష్టాలు ప్రజల బాధలు నాకు తెలుసు. సీమ చరిత్రను తిరగరాయాలన్ ఎన్టీఆర్ హంద్రీనీవా, గాలేరు, నగరి, తెలుగు గంగకు శ్రీకారం చుట్టారు. హంద్రీనీవా నీరు 550 కిలోమీటర్ల ప్రవహించి కుప్పం వరకు వెళ్తాయి. హంద్రీనీవా ద్వారా ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మల్యాల ద్వారా సుమారు 6టీఎంసీల నీరు తీసుకెళ్లవచ్చు అన్నారు. క్లిష్ణగిరి, పత్తికొండ, జీడిపల్లి, పీఏబీఆర్ కు నీరు ఇచ్చే అవకాశం ఉంది. రాయలసీమ రైతుల కుటుంబాల్లో మార్పు రావడమే నా లక్ష్యం, శ్రీశైలం నుంచి ఎస్ఆర్ఎసీ, ముచ్చుమర్రి, మల్యాల కాలువలు వస్తాయి. హంద్రీనీవా నుంచి అనంతపురం, పత్తికొండ, గొల్లపల్లి వరకు మరో కాలువ వెళుతుంది. గాలేరు నగరి నుంచి గండికోట, అవుకు, మైలవరానికి నీళ్లు వస్తాయి. శ్రీశైలం నుంచి ప్రారంభమైన నీరు తిరుపతికి వెళ్లే పరిస్థితి వస్తుందని చంద్రబాబు వెల్లడించారు.

అందరికీ న్యాయం చేస్తా. పరిశ్రమలు పెట్టడానికి చాలా మంది ముందుకు వస్తున్నారు. కానీ గతంలో ఉన్న భూతం మళ్లీ వస్తే మా పరిస్థితేంటీ అని అడుగుతున్నారు. ఆ భూతాన్ని రాజ కీయంగా భూస్థాపితం చేస్తామని వారికి చెబుతున్నా.. మీరు నా మాటను నిలబెట్టాలి, కులం తిండి పెడుతుందా అని ఆలో చించాలి. ప్రజల జీవితాలను మార్చేది రాజకీయాలు. గత ఐదేళ్లు ప్రజలు బిక్కు బిక్కుమంటూ భయంగా బతికారు. అందరూ బాగుండాలని అభివృద్ధి యజ్ఞం చేస్తున్నా. కొందరు రాక్షసులు యజ్ఞ ఫలాలు అందకుండా చేస్తున్నారని సీఎం చంద్రబాబు ఆరోపించారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల, పయ్యావుల, బీసీ జనార్ధన్ రెడ్డి, ఫరూక్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి. నందికొట్కూరు ఎమ్మెల్యేలు గిత్త జయసూర్య,బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గుమ్మనూరు జయరాం, భూమా అఖిల ప్రియ,గౌరు చరిత, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా,జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, మల్యాల సర్పంచ్ ఉమాదేవి, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



ఉత్తేజిత దినపత్రిక



# మారుతీ సుజుకీ బంపర్ ఆఫర్.. ఈ కారుపై రూ.1.50 లక్షల డిస్కౌంట్..

మీరు కొత్త కారు కొనుగోలు చేయాలని భావిస్తున్నారా? మీకో మంచి డీల్ అందుబాటులో ఉంది. మారుతీ సుజుకీ బంపర్ ఆఫర్ తీసుకొచ్చింది. ఈ కారుపై ఏకంగా రూ.1.50 లక్షల వరకు డిస్కౌంట్ కల్పిస్తోంది. అయితే ఈ ఆఫర్ ఈ నెలాఖరు వరకే అందుబాటులో ఉంటుంది. ఆఫర్ వివరాలు తెలుసుకుందాం. మన దేశంలో మారుతీ సుజుకీ కార్లకు మంచి డిమాండ్ ఉంటుంది. వివిధ మోడళ్లను మార్కెట్లోకి తీసుకొచ్చింది. అలాగే భారీ అంచనాలతో 2023 లో భారత్‌లో మారుతీ సుజుకీ జిమ్నీ ఎస్‌యూవీని లాంఛ్ చేసింది కంపెనీ. మహీంద్రా కంపెనీ వంటి ప్రముఖ ఎస్‌యూవీలకు గట్టి పోటీ ఇచ్చేందుకు ఈ కారును తీసుకొచ్చింది. అయితే ఆశించినంత స్పందన రాలేదు. దీంతో కస్టమర్లను తమవైపునకు తిప్పుకుని భారత్‌లో విక్రయాలు పెంచుకునేందుకు భారీ డిస్కౌంట్ ఆఫర్లు ప్రకటించింది. ఏకంగా రూ. 1.50 లక్షల వరకు డిస్కౌంట్ కల్పిస్తోంది. మారుతీ సుజుకీ జిమ్నీ ఎస్‌యూవీ ఐదు డోర్లతో అందుబాటులో ఉంది. ప్రస్తుతం మారుతీ సుజుకీ నెక్సా ప్రీమియం రిటైల్ నెట్ వర్క్ ద్వారా ఈ జిమ్నీ ఎస్‌యూవీ సేల్స్ నిర్వహిస్తోంది కంపెనీ. ఇన్వెంటరీని క్లియర్ చేసే ప్రయత్నంలో భాగంగా 2023లో తీసుకొచ్చిన మోడళ్లను 2024 మోడళ్ల కంటే ఎక్కువ డిస్కౌంట్లు అందిస్తోంది. జిమ్నీ 2024 మోడల్ పై రూ. 50 వేల క్యాష్ డిస్కౌంట్ ఇస్తోంది. అలాగే మరో రూ. 3 వేలు



కార్పొరేట్ డిస్కౌంట్ పొందవచ్చు. అలాగే 2023 లో తయారైన జిమ్నీ మోడళ్లపై గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు డిస్కౌంట్ పొందవచ్చు. అయితే, వేరియంట్, ప్రాంతం, స్టాక్ లభ్యతను బట్టి ఈ ఆఫర్లలో తేడాలు ఉంటాయని గుర్తుంచుకోవాలి. జెటా, ఆల్ఫా అనే రెండు వేరియంట్లలో లభించే మారుతీ సుజుకీ జిమ్నీ ఎస్‌యూవీ ధర రూ. 12. 74 (ఎక్స్ షోరూమ్ ధర) నుంచి మొదలవుతోంది. రూ. 14. 79 లక్షల వరకు ఉంది. ఇండియాలో ఉత్పత్తి అవుతోన్న ఈ కారు దక్షిణాఫ్రికా, ఇండోనేషియా వంటి దేశాలకు ఎగుమతి చేస్తోంది. మారుతీ సుజుకీ జిమ్నీ 1. 5 లీటర్ నేచురల్ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ తో వస్తోంది. ఇందులో 5 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్ ఉంటుంది. 4 స్పీడ్ టార్క్ కన్వర్టర్ యూనిట్ ట్రాన్స్ మిషన్ తో లభిస్తోది. ఇంజిన్ గరిష్ఠంగా 103 బీహెచ్‌పీ పవర్, 134 ఎన్ఎమ్ గరిష్ఠ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. లైఫ్ స్టైల్ ఎస్ యూవీ సెగ్మెంట్ లో మహీంద్రా థార్ వంటి వాటితో ఈ మారుతి సుజుకీ జిమ్నీ ఎస్ యూవీ పోటీ పడుతోంది. మహీంద్రా థార్ ప్రస్తుతం 3 డోర్ వేరియంట్ లో అందుబాటులో ఉంది. ఐదు-డోర్ల వేరియంట్ త్వరలో మార్కెట్లోకి రానుంది. జిమ్నీని విడుదల చేసినప్పటి నుంచి మారుతి సుజుకీ ఈ ఎస్‌యూవీ ధరల వ్యూహంపై విమర్శలను ఎదుర్కొంది. రిటైల్ సేల్స్ ను పెంచుకునే ప్రయత్నంలో మారుతి సుజుకీ జిమ్నీ మోడల్ లో థండర్ ఎడిషన్ ను కూడా విడుదల చేసింది.

# గోవాలో అదిరిపోయే ఫెసిలిటీలతో..!



వర్క్ ఫ్రమ్ హోమ్ తెలుసు.. వర్క్ ఫ్రమ్ ఆఫీస్ తెలుసు.. మరి వర్కేషన్ గురించి మీకు తెలుసా? వర్క్ ప్లస్ వెకేషన్. అంటే వెకేషన్‌కు వెళ్లి అక్కడే ఎంజాయ్ చేస్తూ వర్క్ చేయడం అన్నమాట. కరోనా పుణ్యమా అని ఈ కాన్సెప్ట్‌కు డిమాండ్ ఎక్కువైంది. టూరిజం సంస్థలు ఇప్పుడు ఉద్యోగులు, ట్రావెలర్స్‌కు అన్ని వసతులు కల్పిస్తూ వర్కేషన్ ప్లాన్ చేస్తున్నాయి. ఇప్పుడు గోవా కూడా బెస్ట్ వర్కేషన్ స్పాట్‌గా మారనుంది. కొవిడ్ సమయంలో ఎక్కువ కేసులు పెరగడం.. ఆంక్షలు ఎక్కువ ఉన్న నేపథ్యంలో వర్క్ ఫ్రమ్ హోమ్‌కు డిమాండ్ పెరిగిన సంగతి తెలిసిందే. అయితే అదే సమయంలో చాలా మంది ఉద్యోగులు.. కొత్తగా వర్కేషన్ కాన్సెప్ట్‌కు తెరతీశారు. దూరంగా వెకేషన్‌కు వెళ్లి వర్క్ చేయడాన్ని వర్కేషన్ అని పిలుస్తున్నారు. వర్క్ అండ్ వెకేషన్.. రెండూ కలిపి వర్కేషన్ అన్నమాట. ఇక ఉద్యోగుల్లో ఒత్తిడి తగ్గించి.. ఉత్సాహాన్ని మరింత పెంచే ఈ కాన్సెప్ట్‌కు కొంత కాలంగా డిమాండ్ పెరిగిందని చెప్పొచ్చు. దీంతో మరింత పాపులర్ కాగా.. వర్కేషన్స్ కోసం పలు టూరిజం సంస్థలు కావాల్సినటువంటి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాయి. మంచి ఆఫర్లు కూడా ప్రకటిస్తున్నాయి. వర్కేషన్ అంటే ఎక్కడో దూరంగా ఉన్నటువంటి మంచి మంచి ప్రాంతాల్లో ప్రకృతిని ఆస్వాదిస్తూ పని చేయొచ్చు. హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, కేరళ, గోవాల్లోని బెస్ట్ స్పాట్స్‌కు వెళ్లి కూడా చేయొచ్చు. ఇక ఇప్పుడు వర్కేషన్ కాన్సెప్ట్‌కు మరింత ప్రచారం కల్పించే దిశగా గోవా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గోవాకు వచ్చే సందర్శకుల కోసం వారు పని చేసుకునే విధంగా కో- వర్కింగ్ స్పేస్‌లు ఏర్పాటు చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు అక్కడి పర్యటక శాఖ ప్రకటించింది. ఇందుకోసం మోర్జిమ్, అశ్విమ్ బీచ్‌ల్లోనూ వసతులు కల్పించనున్నట్లు తెలిపింది. ఇలా వర్కేషన్‌కు ప్రోత్సహిస్తే దానికి అనుగుణంగానే రాష్ట్ర పర్యటకానికి కూడా ఊతమందించినట్లు అవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు టూరిజం కార్యదర్శి సంజీవ్ అహుజా. ముఖ్యంగా విదేశాల నుంచి టూరిస్టులు ఎక్కువగా వచ్చి ఇక్కడ వర్కేషన్ చేస్తారని అనుకుంటున్నట్లు వివరించారు. ముఖ్యంగా ఇలా గోవా బీచ్‌లకు వచ్చి వాటిని ఎంజాయ్ చేస్తూ.. పని చేసుకునేందుకు వీలుగా కొత్తగా నోమడ్ వీసాల్ని (సంచార వీసా) జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు అహుజా చెప్పారు. ఆయా బీచ్‌ల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని.. ఇప్పటికే ఆ పనులు వేగవంతం చేసినట్లు స్పష్టం చేశారు. వర్కేషన్ కోసం వచ్చేవారి కోసం నోమడ్ వీసాల్ని అందించే దిశగా కృషి చేయాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్ర హోం శాఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖ రాసినట్లు చెప్పారు. వర్కేషన్ కోసం ఇప్పటికే పెద్దవాళ్ల వర్క్ ఫ్రం హోం సహా వారి పిల్లల ఆన్‌లైన్ క్లాసులకు ఇబ్బందుల్లేకుండా.. హై స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ, గ్యాడ్జెట్స్, పవర్ ఇలా అన్ని రకాల వసతులు కల్పిస్తున్నాయి కొన్ని టూరిజం కంపెనీలు. మెడికల్, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు, ఫ్రెష్ అండ్ హెల్దీ ఫుడ్ వంటివి వర్కేషన్‌లో ఉంటాయి. గోవా సహా ఉత్తరాఖండ్‌లోని ముస్సోరి, డెహ్రాడూన్, నైనిటాల్ వంటి ప్రాంతాలు.. హిమాచల్ ప్రదేశ్‌లోని బిర్.. మేఘాలయ షిల్లాంగ్.. కేరళలోని వర్కాలా బీచ్ వంటివన్నీ వర్కేషన్ కోసం ఫేవరేట్ స్పాట్లుగా ఉన్నాయి.

**వర్కేషన్ కోసం వచ్చేవారి కోసం నోమడ్ వీసాల్ని అందించే దిశగా కృషి చేయాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్ర హోం శాఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖ రాసినట్లు చెప్పారు. వర్కేషన్ కోసం ఇప్పటికే పెద్దవాళ్ల వర్క్ ఫ్రం హోం సహా వారి పిల్లల ఆన్‌లైన్ క్లాసులకు ఇబ్బందుల్లేకుండా.. హై స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ, గ్యాడ్జెట్స్, పవర్ ఇలా అన్ని రకాల వసతులు కల్పిస్తున్నాయి కొన్ని టూరిజం కంపెనీలు.**

# రైల్వే నుంచి రూ.957 కోట్ల ఆర్డర్.. ఏడాదిలో లక్షకు రూ.4 లక్షలు!



రైల్వే శాఖ నుంచి రూ.957 కోట్ల కొత్త ఆర్డర్ అందుకున్నట్లు వెల్లడించిన క్రమంలో ఈ కంపెనీ స్టాక్ అదరగొట్టింది. ఒక్కరోజే దాదాపు 10 శాతం మేర పెరిగి సరికొత్త గరిష్ఠాన్ని తాకింది. అలాగే ఏడాదిలోనే లక్షను రూ.4 లక్షలు చేసింది. ఈ మల్టీబ్యాగర్ స్టాక్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. షేర్లు గురువారం నాటి ట్రేడింగ్‌లో అదరగొట్టాయి. రైల్వే శాఖ నుంచి రూ.956.8 కోట్లు విలువైన కొత్త ఆర్డర్ అందుకున్నట్లు కంపెనీ ప్రకటించిన క్రమంలో ఈ స్టాక్ దూసుకెళ్లింది. గురువారం నాటి ట్రేడింగ్ ఇంట్రా డేలో చూసుకుంటే ఈ స్టాక్ ధర ఒక దశలో 9.5 శాతం మేర పెరిగి రూ. 398 స్థాయిని తాకింది.

ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ స్థాయి కూడా ఇదే కావడం గమనార్హం. అయితే, మార్కెట్ ముగిసే సమయానికి లాభాల స్వీకరణతో కాస్త తగ్గి రూ.370 వద్ద స్థిరపడింది. ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ.14,930 కోట్లుగా ఉంది. అలాగే 52 వారాల కనిష్ఠ ధర రూ. 368గా ఉంది. స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. జుపిటర్ వ్యాగన్ లిమిటెడ్ కంపెనీ రైల్వే శాఖకు 2,237 వ్యాగన్‌లు తయారు చేసి సరఫరా చేసేందుకు డీల్ కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్ట్ విలువ రూ. 956.87 కోట్లుగా ఉంటుందని కంపెనీ తెలిపింది. జూపిటర్ వ్యాగన్స్ లిమిటెడ్ రైల్వే వ్యాగన్లు, ప్యాసింజర్ కోచ్‌లు, వ్యాగన్ విడి భాగాలు, కాస్టింగ్‌లు తయారు చేస్తుంది.

ఈ కంపెనీ రెవెన్యూ ఈ ఆర్థిక ఏడాది క్యూ3లో 39 శాతం పెరిగి రూ. 644 కోట్ల నుంచి రూ. 896 కోట్లకు పెరిగింది. నికర లాభం 80 శాతం పెరిగి రూ. 83 కోట్లకు చేరింది. సంస్థాగత కొనుగోలుదారులకు 1,28,06,595 కొత్త ఈక్విటీ షేర్లను జారీ చేసింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ ద్వారా రూ. 403 కోట్లను సమీకరించింది. జూపిటర్ వ్యాగన్స్ లిమిటెడ్ షేర్లు ఈ సంవత్సరం ఇప్పటి వరకు 20 శాతం లాభాన్ని అందించాయి. గత ఏడాది కాలంలో చూసుకుంటే 272 శాతం మేర పెరిగి ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్ అందించింది. గత ఏడాది క్రితం రూ.1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే.. ఇప్పుడు వాటి వులువ రూ. 3.72 లక్షలు అవుతుంది. అలాగే గత ఐదేళ్లలో చూసుకుంటే దాదాపు 600 శాతం రిటర్నులు ఇచ్చింది.

అంటే 5 ఏళ్ల క్రితం రూ.1 లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి ఇప్పుడు వాటి విలువ రూ. 7 లక్షలు అవుతుంది. మరోవైపు.. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్ తో కూడుకుని ఉంటాయి. పెట్టుబడి పెట్టే ముందు అన్ని తెలుసుకుని, నిపుణుల సలహాలు తీసుకుని ఇన్వెస్ట్ చేయాలి.

**జూపిటర్ వ్యాగన్స్ లిమిటెడ్ రైల్వే వ్యాగన్లు, ప్యాసింజర్ కోచ్‌లు, వ్యాగన్ విడి భాగాలు, కాస్టింగ్‌లు తయారు చేస్తుంది. ఈ కంపెనీ రెవెన్యూ ఈ ఆర్థిక ఏడాది క్యూ3లో 39 శాతం పెరిగి రూ. 644 కోట్ల నుంచి రూ. 896 కోట్లకు పెరిగింది. నికర లాభం 80 శాతం పెరిగి రూ. 83 కోట్లకు చేరింది. సంస్థాగత కొనుగోలుదారులకు 1,28,06, 595 కొత్త ఈక్విటీ షేర్లను జారీ చేసింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూష నల్ ప్లేస్‌మెంట్ ద్వారా రూ. 403 కోట్లను సమీకరించింది. జూపిటర్ వ్యాగన్స్ లిమిటెడ్ షేర్లు ఈ సంవత్సరం ఇప్పటి వరకు 20 శాతం లాభాన్ని అందించాయి.**

# తమ పౌరులకు అమెరికా హెచ్చరికలు

ఉక్రెయిన్‌తో గత రెండేళ్లుగా దండయాత్ర సాగిస్తోన్న రష్యాపై అంతర్జాతీయ సమాజం ఆంక్షలు విధించింది. అయినా సరే పుతిన్ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఈ ఆంక్షలను బేఖాతరు చేస్తూ యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్యా రాజధాని మాస్కో నగరంలో ఉగ్రదాడులకు ప్లాన్ చేసినట్టు అమెరికా నిఘా వర్గాలు పసిగట్టాయి. దీంతో అక్కడ తమ పౌరుల భద్రత కోసం అడ్వైజరీ జారీచేసింది. వచ్చే రెండు రోజుల్లో భారీ పేలుళ్ల జరుగుతాయని అంచనా వేసింది.



రష్యాలోని తమ పౌరులకు అమెరికా హెచ్చరికలు చేసింది. మాస్కోలోని రద్దీ ప్రాంతాలు, జన సమూహాలకు దూరంగా ఉండాలని, తీవ్రవాదులు దాడికి ప్లాన్ చేశారని రష్యాలోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరించింది. తక్షణమే రష్యాను విడిచిపెట్టాలని పదేపదే కోరిన రాయబార కార్యాలయం.. ముప్పు స్వభావం గురించి పూర్తి వివరాలను మాత్రం వెల్లడించలేదు. అయితే, గుమిగూడి ఉండొద్దని, చుట్టూ పరిసరాల గురించి గమనించాలని సూచించింది.

మాస్కోలో జనసమూహాలు,కచేరీలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తీవ్రవాదులు కుట్రలు చేశారన్న నివేదికలను పర్యవేక్షిస్తోంది.. రాబోయే 48 గంటల్లో పెద్ద సమావేశాలకు దూరంగా ఉండాలని అమెరికా పౌరులకు సూచిస్తున్నాం' అని రాయబార కార్యాలయం తన వెబ్‌సైట్‌లోని పేర్కొంది. ఉక్రెయిన్‌పై దండయాత్ర.. 1962 క్యూబా సంక్షోభం తర్వాత పశ్చిమ దేశాలతో రష్యా సంబంధాలలో లోతైన సంక్షోభాన్ని రేకెత్తించింది. ఉక్రెయిన్‌కు సాయంగా పశ్చిమ దేశాలు తమ సైనికులను పంపితే అణు యుద్ధాన్ని ఎదుర్కొక తప్పదని పుతిన్ హెచ్చరించారు. అమెరికాతో సంబంధాలు ఎన్నడూ లేనంత అధ్వాన్నంగా ఉన్నట్టు మాస్కో పేర్కొంది. ఉక్రెయిన్‌కు ఆర్థిక, ఆయుధాలు, తెలివితేటలతో మద్దతు ఇవ్వడం ద్వారా అమెరికా రష్యాకు వ్యతిరేకంగా పోరాడుతోందని మండిపడింది.

# ప్రాణాలు తీస్తున్న ప్యారెట్ ఫీవర్.. లక్షణాలు ఏంటంటే?

ఇప్పుడు ఈ వ్యాధి ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తోంది. యూరప్ దేశాల్లో ఈ ప్యారెట్ ఫీవర్ పేరు చెబితేనే అక్కడివారు గజగజ వణికిపోతున్నారు. ఈ ప్యారెట్ ఫీవర్ కారణంగా ఇప్పటివరకు యూరప్ దేశాల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇంతకీ అసలు ఈ ప్యారెట్ ఫీవర్ అంటే ఏంటి. దాని లక్షణాలు ఎలా ఉంటాయి. అది ఎలా వ్యాప్తి చెందుతుంది అనే విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం. కరోనా మహమ్మారి కొన్నేళ్లుగా ప్రపంచాన్ని గడగడలాడిస్తోంది. ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు ఈ కొవిడ్ వైరస్ ధాటికి అతలాకుతలం అయ్యాయి. ఈ క్రమంలోనే తాజాగా మరో వ్యాధి భయభ్రాంతులకు గురి చేస్తోంది. ప్యారెట్ ఫీవర్ అనే వ్యాధి ప్రస్తుతం యూరప్ దేశాలకు చుక్కలు చూపిస్తోంది. బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ వల్ల వ్యాప్తి చెందే ఈ ప్యారెట్ ఫీవర్ కారణంగా యూరప్ దేశాల్లో ఇప్పటివరకు మృతుల సంఖ్య ఐదుకు చేరింది. ఇక ఈ ప్యారెట్ ఫీవర్ కేసుల సంఖ్య కూడా భారీగా పెరుగుతుండటంతో ప్రపంచ దేశాలు తీవ్ర కలవరపాటుకు గురవుతున్నాయి. ఐరోపా దేశాలైన ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్వీడన్, నెదర్లాండ్స్ దేశాల్లో ఈ ప్యారెట్ ఫీవర్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. ఇప్పటివరకు ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ-డబ్ల్యూహెచ్ఓ తాజాగా వెల్లడించింది. ఈ ప్యారెట్ ఫీవర్ వ్యాధి వ్యాప్తిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని పేర్కొంది. క్లామిడియా పిట్టాసి అనే బ్యాక్టీరియా వల్ల పిట్టకోసిస్ అనే వ్యాధి వస్తుంది. ఈ పిట్టకోసిస్ వ్యాధినే ప్యారెట్ ఫీవర్‌గా పిలుస్తున్నారు. పౌల్ట్రీ, అడవి, పెంపుడు పక్షుల వల్ల ఈ ప్యారెట్ ఫీవర్ వ్యాప్తి చెందుతుంది. ఇన్‌ఫెక్షన్ సోకిన పక్షుల్లో వ్యాధి లక్షణాలు కనిపించకపోయినప్పటికీ ఈ ప్యారెట్ ఫీవర్ సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఈ ప్యారెట్ ఫీవర్ వ్యాప్తి యూరోపియన్ దేశాల్లోనే ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. గత 5 ఏళ్లుగా యూరప్ దేశాల్లో పదుల సంఖ్యలో కేసులు నమోదైనట్లు ఆయా దేశాల్లో లెక్కలు చెబుతున్నాయి. కానీ ఈ కేసుల కంటే నిజానికి ఈ సంఖ్య మరింత



ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే అమెరికా వ్యాధి నియంత్రణ, నిర్మూలన కేంద్రం రంగంలోకి దిగింది. ఈ ప్యారెట్ ఫీవర్ సోకిన పక్షులు స్రవించే వ్యర్థాలతోపాటు వాటి నుంచి వచ్చే ధూళి కణాలను పీల్చడం వల్ల ఈ వ్యాధి మనుషులకు సోకే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇవి మాత్రమే కాకుండా పక్షులు కరవడం వల్ల కూడా నేరుగా మానవులకు ఈ ప్యారెట్ ఫీవర్ వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆ ప్యారెట్ ఫీవర్ సోకిన జంతువులను తినడం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందదని స్పష్టం చేశారు. ఇక మనుషులకు సోకిన తర్వాత ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందడం సాధ్యమే అయిన ప్పటికీ.. ఇప్పటివరకు ఇలాంటి సంఘటనలు జరిగిన దాఖ లాలు లేవని పలు అధ్యయ నాలు వెల్లడిస్తున్నాయి. ఇక ఈ ప్యారెట్ ఫీవర్ సోకిన వారికి వ్యాధి లక్షణాలు సాధారణం గానే కనిపిస్తాయి. అయితే 5 రోజుల నుంచి 14 రోజుల తర్వాతే ఈ లక్షణాలు బయటికి వస్తాయి. తల, కండ రాల నొప్పి, పొడి దగ్గు, జ్వరం, చలిగా ఉండ టం వంటి లక్షణాలు ఉంటాయని డాక్టర్లు వెల్లడించారు. ఇక ఈ ప్యారెట్ ఫీవర్ చికిత్సలో యాంటీ బయాటిక్స్ సమర్థవంతంగా పనిచేస్తా యని గుర్తించారు. అయితే ఈ ప్యారెట్ ఫీవర్ కారణంగా మరణించడం చాలా అరుదు అని చెబుతున్న ప్పటికీ.. ఇప్పటివరకు ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# మోదీ మహిళా దినోత్సవ కానుక



దేశీయ దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ సహ-వ్యవస్థాప కుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తికి మరో అరుదైన అవకాశం దక్కింది. ఇన్ఫోసిస్ మాజీ ఛైర్మన్‌గా.. రచయిత గా తనకంటూ ఓ ప్రత్యేకత చాటుకున్నారు సుధా మూర్తి. తాజాగా, పెద్దల సభకు ఆమెను నామినేట్ చేస్తూ రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ స్వయంగా తెలియజేశారు. తన కుమార్తె అక్షతామూర్తి మూడు నెలల పాపగా ఉన్నప్పుడు తల్లిదండ్రుల వద్ద ఉంచాల్సి వచ్చింది. ఇన్ఫోసిస్ మాజీ ఛైర్మన్, రచయిత్రి సుధామూర్తిని రాజ్యసభకు నామినేట్ చేస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. సుధామూర్తి నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపినట్టు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్య మం ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ప్రధాని తెలియజేశారు. సుధామూర్తిపై ఈ సంద ర్భంగా ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. సామాజిక సేవ, విద్యలో ఆమె చేసిన సేవలను మోదీ కొనియాడారు. 'సుధామూర్తిని రాజ్యసభకు రాష్ట్రపతి నామినేట్ చేశారనే వార్త చెప్పడానికి సంతోషిస్తున్నాను.. సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో సహా విభిన్న రంగాలకు సుధా జీ చేసిన కృషి అపారమైనది.. స్ఫూర్తిదాయకం. ఆమె రాజ్యసభలో ఉండటం మన 'నారీ శక్తికి శక్తివంతమైన నిదర్శనం.. . దేశ సమర్థతని, మహిళల శక్తిని పెంచాలన్న మా లక్ష్యానికి ఇదో గొప్ప ఉదాహరణ' అని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇక, ఇన్ఫోసిస్ ఎదుగుదలలో సుధామూర్తి శ్రమ ఎంతగానో ఉంది. ఆ సంస్థకు ఛైర్మన్ హోదాలోనూ పనిచేశారు. ప్రస్తుతం 83.92 బిలియన్ డాలర్ల విలువ కలిగిన స్థాయికి చేరిన ఇన్ఫోసిస్ ప్రారంభంలో చాలా సవాళ్ళను ఎదుర్కొన్నట్లు, దాని కోసం అనేక త్యాగాలను చేయాల్సి వచ్చినట్లు సుధామూర్తి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తమ కుమార్తె అక్షతా మూర్తిని మూడు నెలల చంటిబిడ్డను తమ తల్లిందండ్రుల దగ్గర వదిలిపెట్టాల్సి వచ్చిందని వెల్లడించారు. ఒక కంపెనీ స్థాపించినప్పుడు.. ఎదురయ్యే కష్టమైన ఎన్నో సవాళ్ళను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని సుధామూర్తి చెప్పారు. పిల్లల పెంపకం విషయం లోనూ చాలా జాగ్రత్తగా ఉండాలని ఒక సంద ర్భంలో సూచించారు. 'ఎవరి కలలు వారివే. తల్లిదండ్రులు తమ కలలను పిల్లల మీద రుద్దకూడదు. పిల్లలు ప్రతి ఒక్కరికీ తమకంటూ కొన్ని ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు ఉంటా యి. వాటిని తల్లిదండ్రులు గౌరవించాలి.. వ్యక్తి గౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని గుర్తించడానికి డబ్బు ప్రామాణికం కాదు. క్లాసులోని పిల్లల్లో కొందరు ఎక్కువ డబ్బు ఉన్న ఇంటి వాళ్లు ఉంటారు. కొందరు తక్కువ డబ్బు ఉన్న వాళ్లు ఉంటారు. అందరితో ఒకేరకంగా స్నేహంగా మెలగాలని పిల్లలకు నేర్పించాలి' అని చెబుతారు సుధామూర్తి.

# విమానం గాల్లో ఉండగా ఊడిపోయిన టైరు..




అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన విమానం కొద్దిసేపటికే దాని టైరు ఊడిపడిపోయింది. ఈ సమయంలో పైలట్ అప్రమత్తంగా వ్యవహరించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. గురువారం అమెరికాలోని జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విమానం గాల్లో ఉండగా.. దాని టైరు ఊడిపడింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. అమెరికాకు చెందిన యునైటెడ్ ఎయిర్‌లైన్స్ విమానం బోయింగ్ 777-200 శాన్‌ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి జపాన్‌లోని ఒసాకాకు బయల్దేరింది. స్థానిక కాలమానం ప్రకారం గురువారం ఉదయం ఈ విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే వెనుక వైపున ల్యాండింగ్ గేర్‌లోని టైరు ఊడిపోయింది. అది విమానాశ్రయంలోని పార్కింగ్ లాట్‌లో ఉన్న కారుపై బలంగా పడటంతో వాహనం ధ్వంసమైంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. టైరు ఊడిన విషయాన్ని గమనించిన పైలట్లు వెంటనే విమానాన్ని దారిమళ్లించారు. లాస్‌ఏంజిల్స్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. అది సురక్షితంగా ల్యాండ్ అయ్యిందని.. ప్రయాణికుల ను మరో విమానంలో గమ్యస్థానానికి చేర్చినట్టు ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. ఘటన సమయానికి విమానంలో 235 మంది ప్రయాణికులు, 14 మంది సిబ్బంది ఉన్నారు. బోయింగ్ 777 విమానాల్లో రెండు ల్యాండింగ్ గేర్‌లకు ఆరు చొప్పున టైర్లు ఉంటాయి. చక్రాలు ఊడినా, డ్యామేజ్ అయినా విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యేలా ఈ డిజైన్ చేశారు. తాజా ఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఎయిర్‌పోర్ట్ అధికార ప్రతినిధి డౌగ్ యాకేల్ మాట్లాడుతూ.. 'విమానం బయలుదేరిన కొద్దిసేపటికే ఎడమ వైపు మెయిన్ ల్యాండింగ్ గేర్ వద్ద ఉన్న ఆరు టైర్లలో ఒకటి విడిపోయి, పార్కింగ్ స్థలంలో కారుపై పడింది... దాని వెనుక కిటికీ పగలడం వంటి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.. ఆపై సమీపంలోని కంచెను తాకింది.. అదృష్టవశాత్తూ ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు' అని తెలిపారు.









# జలుబు, ఫ్లూ తగ్గించే.. యోగాసనాలు ఇవే..!









వానాకాలం అంటే చాలా మంది ఇష్టపడుతూ ఉంటారు. అయితే, వర్షాకాలం వ్యాధుల కాలం అంటుంటారు. ఈ సీజన్‌లో అనారోగ్యాలూ ఎక్కువగా ఇబ్బంది పెడుతూ ఉంటాయి. వర్షాకాలంలో జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఫ్లూ వంటి సమస్యలతో చాలా మంది బాధపడుతుంటారు. నిజానికి, ఈ కాలంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. దీంతో అనారోగ్యాల ఎక్కువగా ఎటాక్ చేస్తూ ఉంటాయి. జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం పొందడానికి హెర్బల్ డ్రింక్స్ తీసుకోవడం, ఎసెన్షియల్ ఆయిల్స్ వాసన పీల్చడం, సూప్స్ తాగడం వంటి ఇంటి చిట్కాలను ఫాలో అవుతూ ఉంటాయి. జలుబు, ఫ్లూ నుంచి త్వరగా బయటపడటానికి యోగాసనాలు ఎఫెక్టివ్‌గా సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. బాలాసనం వేయడానికి ముందుగా చాప మీద మోకాళ్లపై కూర్చోవాలి. ఆ తర్వాత పాదాలపై పిరుదులు ఆనించి కూర్చోవాలి. దీన్ని వజ్రాసనం అంటారు. తరువాత నుదురు భాగం నేలకు తగిలేలా ముందుకు వంగాలి. తర్వాత రెండు చేతులను ముందుకు పూర్తిగా చాపాలి. అలా ఉండి నెమ్మదిగా శ్వాస తీసుకోవడం, వదలడం చేయాలి. శరీరాన్ని పూర్తిగా విశ్రాంతి తీసుకోనివ్వాలి. శ్వాస మీద ఏకాగ్రత పెట్టి, శరీరం, మనస్సు ఫ్రీ చేసుకోవాలి. ఈ భంగిమలో కనీసం 30 సెకన్ల పాటు ఉండాలి.

ఉష్ట్రాసనం.. ఉష్ట్రాసనం వేయడానికి ముందుగా.. మోకాళ్ల మీద కూర్చోవాలి. రెండు పాదాలనూ కిందికి అదిమిపెట్టి ఉంచాలి. వీలైనంత వెనక్కి వంగి, కుడి చేత్తో కుడి కాలి మడమని, ఎడమ చేత్తో ఎడమకాలి మడమని పట్టుకోవాలి. తలను పూర్తిగా కిందికి వంచేయాలి. ఈ భంగిమలో ఎంతసేపు ఉండగలిగితే అంతసేపు ఉండొచ్చు. కనీసం 20 క్షణాలు ఉండగలిగితే మంచిది. తర్వాత మెల్లగా రిలాక్స్ అవ్వాలి. ఇలా రెండు, మూడుసార్లు చేయాలి. హలాసనం.. హలాసనం వేయడానికి ముందుగా మ్యాట్‌పై పడుకుని నేలపై చేతులను సమాంతరంగా చాపాలి. ఇప్పుడు నడుము కింది భాగాన్ని మెల్లిగా పైకి లేపుతూ తలకు పై భాగంలో కాళ్లను తీసుకువచ్చే ప్రయత్నం చేయాలి. ఈ భంగిమలో కనీసం 10 సెకన్లు ఉండి.. సాధారణ స్థితికి రండి. భుజంగాసనం.. భుజంగాసనం వేయడానికి ముందుగా.. బోర్లా పడుకొని శరీరం మొత్తాన్ని పూర్తిగా స్ట్రెచ్ చేయాలి. రెండు పాదాల వేళ్లు, మడమలు తాకేలా చూసుకోవాలి. అరచేతులను ఛాతీ పక్కలకు తీసుకొచ్చి, నేలకు ఆనించాలి. శ్వాసను తీసుకుంటూ నెమ్మదిగా తల, ఛాతీని పైకి లేపాలి. మోచేతులు నేలకు ఆని ఉండేలా చూసుకోవాలి. కొద్దిసేపయ్యాక శ్వాసను వదులుతూ తిరిగి మామూలు స్థితికి రావాలి.

# ఫ్రెండ్స్‌లా ఎలా ఉండాలో చెప్పిన అత్తలు..!

చాలామంది అత్తాకోడళ్ల మధ్య.. పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. కోడలు తన కొడుకును ఎక్కడ కొంగున కట్టేసుకుంటుందనే భయం అత్తది, అత్తగా తనపై పెత్తనం చెలాయిస్తుందన్న ఆందోళన కోడలిది. వీళ్లిద్దరి మధ్య ఎప్పుడూ కోల్డ్ వార్ జరుగుతూనే ఉంటుంది. కొందరి ఇళ్లల్లో ఈ ఇద్దరి మధ్య పెద్ద.. పెద్ద యుద్ధాలే జరిగిపోతాయ్. కష్టమైన, క్లిష్టమైన కోడళ్లతో ఎలా మెలగాలో.. అత్తలు మనతో పంచుకున్నారు.

వేరేగా ఉండమన్నా.. నా కొడుకుది లవ్ మ్యారేజ్. అతను వేరే కులానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు.. కాబట్టి మా సిద్ధాంతాలు, సంస్కృతులు చాలా భిన్నంగా ఉంటాయి. నేను, నా కొడలిని కూతురుగానే భావించాను.. ఎందుకంటే నాకు ఇద్దరు కొడుకులు, నాకు అమ్మాయిలు లేరు. మా ఇంటికి ఒక అమ్మాయి రావడం చాలా సంతోషంగా అనిపించింది. కానీ నాకు స్వార్థపూరిత, ఇమ్‌మెచ్యూర్ కోడలు దొరికిందని కొన్ని రోజుల్లోనే అర్థమైంది. తన చాలా తప్పులు చేసేది, అవి తప్పులని మా అబ్బాయికి కూడా తెలుసు. కానీ, తనను ఏమి అనేవాడు కాదు. ఒక రోజు నాకు, మా కోడలికి పెద్ద గొడవ జరిగింది. ఆ గొడవ ఎంతకు దారి తీసిందంటే.. మా అబ్బాయిని వేరేగా ఉండమని చెప్పేంతగా. తనను వేరే కాపురం వెళ్లమనడం చాలా బాధగా అనిపించింది. కానీ ఇది ఒక్కటే మార్గం. ఇప్పటికి 7 సంవత్సరాలు గడిచాయి. మా అబ్బాయి పెళ్లి అయ్యి 7 ఏళ్లు అయింది. ఇప్పుడు మేము చాలా ఫ్రెండ్లీగా ఉంటున్నాం.

టిట్ ఫర్ టాట్.. మొదట్లో నా కోడలు, నేను చాలా ఫ్రెండ్లీగా ఉండేవాళ్లం. తను నాతో చాలా మంచిగా ప్రవర్తించేది.. రాను రాను తన అసలు రంగు చూపించడం మొదలుపెట్టింది. మా అబ్బాయి ఇంట్లో లేనప్పుడు వింతగా ప్రవర్తించేది. తను నన్ను నా భర్తను మా ఇంటికి కొంతదూరంలో ఉన్న మా చిన్న ఫ్లాట్‌కు పంపించేయాలని అనుకుంటుందని నేను గ్రహించాను. తను ఈ విషయం డైరెక్ట్‌గా మాకు చెప్పి ఉంటే నేను కచ్చితంగా ఒప్పుకునే దాన్ని, మా పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వడం నాకు ఇష్టమే. కానీ, తన ప్రవర్తన నాకు నచ్చలేదు.. దీంతో నేను తను ఎలా యాక్ట్ చేస్తుందో, నేను అలాగే నటించడం స్టార్ట్ చేసేతత. రెండు వారాల తర్వతా.. తను తిరిగి ట్రాక్‌లోకి వచ్చింది

కూతురిలా చూసుకోవాలి.. కోడలితో అంత ఈజీ కాదని నా ఫ్రెండ్స్ నన్ను హెచ్చరించే వాళ్లు. కానీ, నేను కోడలితో చాలా సంతోషంగా ఉన్నాను. నా కోడలిని నేను కూతురిలా చూసుకుంటా, తను కూడా నాతో ఫ్రెండ్లీగా ఉంటుంది. తను మాతో చాలా హ్యాపీగా ఉంటుంది. చిన్నచిన్న తగాదాలను, సమస్యలను వెంటనే పరిష్కరిస్తుంది. ఇంటి ఆనందానికి సంబంధించిన అంశాలను చూసుకుంటుంది.

తప్పుగా అర్థం చేసుకున్నా.. నా కోడలు ఇంటికి వచ్చిన తర్వాత మా అమ్మాయి, నా భర్త, మా మామగారు కూడా తన పార్టీకి మారిపోయారు. ఆమె ఏమి చేసినా తెగ పొగిడేవారు, తన వంటను ఎంతో మెచ్చుకునేవారు.. నా వంట కంటే కూడా బాగుందని పొగడ్తలతో ముంచేసేవారు. నాక చాలా అసూయగా అనిపించింది. రెండుమూడేళ్లు నేను ఆమెను అసహ్యించుకున్నాను. ఆ తర్వాత.. నా తప్పు నాకు తెలిసొచ్చింది. నేను ఆమెతో పోటీ పడటం మానేయాలని నిర్ణయించుకున్నాను. ఈ మార్పు మా బంధాన్ని బలపరిచింది. నా ఒత్తిడి దూరం అయ్యింది, నేను రిలాక్స్ అయ్యాను. ఇప్పుడు మేమిద్దరం తల్లీకూతుర్లులా మారిపోయాం.


కౌన్సెలింగ్ వెళ్లాం.. మొదట్లో నాకు, నా కోడలికి అంతగా పడేది కాదు. నాకు ఇంట్లో నెగిటివిటీ ఉండటం ఇష్టం ఉండదు. నేను సమస్య పరిష్కారం కోసం గూగుల్ చేశాను. నేను ఆమెతో కలిసి కౌన్సెలింగ్‌కి వెళ్లాలని నిర్ణయించుకున్నాను. దీనికి ఆమె కూడా ఒప్పుకుంది. మేమిద్దరం కలిసి కౌన్సెలింగ్ సెషన్‌లకు వెళ్లాం. ఇప్పుడు మా మధ్య బంధం చాలా అందంగా మారింది. మా మధ్య అపార్థాలు తొలగాయి. ఇప్పుడు నేను, నా కోడలు చాలా హ్యాపీగా ఉంటున్నాం.





**మా అబ్బాయి ఇంట్లో లేనప్పుడు వింతగా ప్రవర్తించేది. తను నన్ను నా భర్తను మా ఇంటికి కొంతదూరంలో ఉన్న మా చిన్న ఫ్లాట్‌కు పంపించేయాలని అనుకుంటుందని నేను గ్రహించాను. తను ఈ విషయం డైరెక్ట్‌గా మాకు చెప్పి ఉంటే నేను కచ్చితంగా ఒప్పుకునే దాన్ని, మా పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వడం నాకు ఇష్టమే. కానీ, తన ప్రవర్తన నాకు నచ్చలేదు..**

# నానబెట్టి తింటే సమస్యలు దూరం









డ్రైఫ్రూట్స్ తినడం వల్ల ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయని అందరికీ తెలుసు. డ్రైఫ్రూట్స్ తినడం వల్ల కలిగే బెనిఫిట్స్‌తో వాటిని తీసుకుంటారు. ఫిగ్స్‌ని తీసుకోవడం వల్ల చాలా హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయి. ఈ పండ్లలో మనకి అవసమయ్యే ప్రత్యేక పోషకాలు ఉన్నాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటే చాలా లాభాలు ఉన్నాయి. అవేంటంటే..


సంతానోత్పత్తి.. ఇక స్త్రీలలో సంతానోత్పత్తిని పెంచడంలోనూ అంజీర్ హెల్ప్ చేస్తుంది. మెనోపాజ్ తర్వాత ఎదురయ్యే చాలా సమస్యల్ని దూరం చేయడంలో అంజీర్ పండ్లు హెల్ప్ చేస్తాయి. ఇందులో జింక్, మెగ్నీషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. అలాగే నానబెట్టిన అంజీర్ పండ్లని తినడం వల్ల హార్మోన్ల మార్పులకి చాలా మంచిది.

మలబద్ధకం.. మలబద్ధకం నుంచి రిలీఫ్ పొందడంలో ఫిగ్స్ హెల్ప్ చేస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నానబెట్టిన అంజీర్ పండ్లని తీసుకుని ఆ నీటిని తీసుకోవడం వల్ల మలబద్ధకం దూరమవుతుంది. ఫిగ్స్‌లోని ఫైబర్ మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. అంతే కాదు, వీటిని తీసుకోవడం వల్ల అజీర్ణం కూడా దూరమవుతుంది.

షుగర్ కంట్రోల్.. అంజీర్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. పొటాషియం బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్‌ని నియంత్రించడంలో హెల్ప్ చేస్తుంది. అంతేకాదు, ఇందులోని ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్, ఫినాల్ గుండె ఆరోగ్యానికి మంచిది.

చర్మానికి మంచిది.. అంజీర పండ్లని నానబెట్టి ఉదయాన్నే తిని, ఆ నీటిని తాగితే బాడీలోని టాక్సిన్స్ దూరమవుతాయి. ఇది చర్మాన్ని కాంతివంతం చేస్తుంది. మన చర్మ సమస్యల్ని చాలా వరకూ దూరం చేస్తుంది. దీంతో మీ అందం పెరుగుతుంది. బరువు తగ్గడానికి.. చాలా మంది బరువు తగ్గడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. అలాంటి వారు ఈ పండ్లని తినడం మంచిది. ఫైబర్ పుష్కలంగా ఉండే అంజీర్ పండ్లని తినడం వల్ల బరువు తగ్గేందుకు హెల్ప్ చేస్తుంది. అయితే, సరైన మోతాదులో తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం కూడా ఉంది.

# కాఫీ ఇలా తాగితే బరువు తగ్గుతారట..








బరువు తగ్గడానికి చాలామంది ట్రై చేస్తారు. కానీ, హెల్దీ వేలో ఉంటే ఇంకా బావుంటుంది. అలాంటి ఓ హెల్దీ వెయిట్‌లాస్ డ్రింక్ చూద్దాం.బటర్ కాఫీ, బుల్లెట్ ప్రూఫ్ కాఫీలు. వెయిట్‌లాస్ డ్రింక్స్‌లో ఇవి ఒకటి. ఇలాంటి డ్రింక్స్ మీరు బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. ఇలాంటి డ్రింక్స్‌లోబ్రకోలీ కాఫీ కూడా ఒకటి. దీనిని తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారట. మరి ఇది ఎలా తయారుచేస్తారు..

బ్రకోలీలో పోషకాలు.. బ్రకోలీలో ఫైబర్, విటమిన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో పీచుపదార్థం బాడీలోని కొవ్వుని కరిగించి బరువు కంట్రోల్‌లో ఉంటుంది. దీనిని కాఫీ రూపంలో తీసుకోవచ్చు. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, సోడియం, పొటాషియం, కార్బోహైడ్రేట్స్, ఫైబర్స్, ప్రోటీన్, కాల్షియం, ఐరన్‌లు ఉంటాయి. బెనిఫిట్స్.. బ్రోకలీలోని కాల్షియం ఎముకలు, దంతాల ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. ఇందులో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండడం వల్ల బరువు తగ్గడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలని తగ్గించి మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. బ్రకోలీలో ఉండే యాంటీ క్యాన్సర్ గుణాలు క్యాన్సర్‌ని తగ్గిస్తుంది. బ్రకోలీని గుండె జబ్బులు, క్యాన్సర్ నుండి మిమ్మల్ని రక్షిస్తుంది.

# ఫోన్ ఎక్కువగా వాడుతున్నారా..?







ప్రపంచ జనాభాతో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెల్‌ఫోన్‌ల సంఖ్యే ఎక్కువంట. అంతలా పెరిగిపోయింది ఫోన్ వాడకం. ఫోన్ వచ్చిన కొత్తలో.. కేవలం మాట్లాడుకోవడం కోసమే వాడేవారు. మరి ఇప్పుడు.. బ్యాంక్ లవాదేవీలు, షాపింగ్, సినిమాలు చూడటం, ఫోటోలు, వీడియోలు తీయడం ఇలా దాదాపు అన్ని పనులు ఫోన్‌తోనే జరిగిపోతున్నాయి. అయితే చాలామందికి ఫోన్ వాడకంలో కంట్రోల్‌లో ఉండదు. పొద్దున లేచింది మొదలు.. రాత్రి పడుకునే వరకూ ఫోన్ వాడుతూనే ఉంటారు. సెల్‌ఫోన్ చేతిలో ఉంటే పక్కన ఉన్నవారితో అవసరమే ఉండదు. అసలు చుట్టూ ఏం జరుగుతుందో కూడా పట్టించుకోరు. ఇలా విచ్చలవిడిగా ఫోన్ వాడితే.. అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కళ్లు అలసిపోతాయ్.. ఫోన్ ముందేసుకుని.. గంటల గంటలు గడిపేతే.. కళ్లు అలసిపోతాయ్. అదే పనిగా డిజిటల్ స్క్రీన్ చూడటం వల్ల కళ్లు పొడిబారడం, అస్పష్టమైన దృష్టి, తలనొప్పి, అలసట వంటి లక్షణాలకు దారితీస్తుంది. ఫోన్ అతిగా వాడితే.. దృష్టి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.

ఫోన్ పక్కన పెట్టుకుని పడుకుంటున్నారా.. అయితే వెరీ రిస్క్.. నిద్రలేమి.. ఫోన్ అతిగా వాడితే.. నిద్రలేమి సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. రాత్రి పడుకునేటప్పుడు ఫోన్ చూస్తే మొబైల్ స్క్రీన్ నుంచి వచ్చే బ్లూలైట్ మెలటోనిన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది. ఈ హార్మోన్ నిద్ర రావటంలో సహాయపడుతుంది. కాంతి ఎక్కువసేపు కంటిపై పడటం వల్ల నిద్రలేమి సమస్య ఎదురవుతుంది. నిద్రలేమి అనేక తీవ్ర అనారోగ్యాలకు దారితీస్తుంది.

మెడ, వెన్నునొప్పి..రోజంతా ఫోన్ వాడితే.. మెడ, వెన్నెముక ఎక్కువ సేపు వంగే ఉంటాయి. ఇది దీర్ఘకాలిక వెన్నెముక సమస్యలతో పాటు మెడ, వెన్నునొప్పికి కారణమవుతుంది.

సెల్‌ఫోన్ ఎల్బో.. చేతిలో సెల్‌ఫోన్‌ను వాడుతుంటే సెల్‌ఫోన్ ఎల్బో వచ్చే అవకాశం ఉంది. సెల్‌ఫోన్ మాట్లాడేటప్పుడు చేతిని మలుస్తూ ఉంటారు. ఎక్కువగా వాడినప్పుడు కూడా చేతిని ఒకే కోణంలో ఉంచుతుంటారు. దీని వల్ల మోచేయి దగ్గర ఉండే అల్నార్ నరం ఒత్తిడికి గురౌతుంది. దీంతో చేతికి తిమ్మిర్లు వస్తుంటాయి. మణికట్టు నుంచి మొదలు మోచేయి వరకూ నరం నొప్పి వస్తుంది. దీని నుంచి తప్పించుకోవాలంటే ఫోన్ మాట్లాడేటప్పుడు ఎక్కువ సమయం ఒకే చేతితో పట్టుకోకూడదు.

వేళ్ల నొప్పి.. ఫోన్‌లో ఎక్కువసేపు టైప్ చేయడం, స్వైప్ చేయడం, పట్టుకోవడం వల్ల మన మణికట్టు, వేళ్లు, బ్రొటనవేళ్లలో స్నాయువు, కార్పల్ టన్నెల్ సింద్రోమ్ వంటి రిపీట్ స్ట్రెయిన్ ఇంజరీస్ ఏర్పడవచ్చు.

మానసిక ఆరోగ్యం దెబ్బతిం టుంది.. పొద్దునే లేచింది మొదలు వివిధ సమాచారం కోసం వెతకటం, వాట్సప్‌లో మేసేజ్‌లు ఇలాంటివి ఫోన్‌లో వెతుకుతూ ఉంటారు. ఈ ప్రభావం మానసిక స్థితిపైనా ప్రతికూలంగా ఉంటుందని అధ్యయనాలు చెప్తున్నాయి. ఇది ఒత్తిడి, ఆందోళన, (తప్పిపోతాననే భయం) వంటి సమస్యలు ఎదురవుతాయి. మనల్ని మనం ఇతరులతో పోల్చుకోవడం, నిరంతరం ప్లగ్ ఇన్ చేయడం మన మానసిక ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

# తెలంగాణలో భారీ వర్షాలు.. వాతావరణ శాఖ హెచ్చరిక!



తెలంగాణ: రాష్ట్రంలో రాగల నాలుగు రోజుల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇప్పటికే ఎగువన కురిసిన వర్షాలకు జలాశయాలు నిండుకుండలా మారాయి. దాంతో అధికారులు అప్రమత్తమయ్యారు..

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాగల నాలుగు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈదురు గాలులతో కూడిన వర్షాలతో పాటు భారీ వర్షాలు కూడా నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది.

రాష్ట్రంలోని ఆదివాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో బుధవారం అక్కడక్కడ ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

అదేవిధంగా నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో గురవారం రోజు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, జనగాం, సిద్ధిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని చెప్పింది.

మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట జిల్లాల్లో శుక్రవాం భారీ వర్షాలు నమోదవ్వనున్నాయి. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్ జిల్లాల్లో శనివారం వర్షాలు పడే అవకాశం ఉంది. వర్షాలు నమోదయ్యే అవకాశం ఉన్న జిల్లాలకు వాతావరణ శాఖ యల్లో అలర్ట్‌ను జారీ చేసింది.

ఇటీవల మహారాష్ట్ర, ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు తెలంగాణలోని ప్రాజెక్టులన్నీ నిండుకుండలా మారాయి. వరద నీరు భారీగా చేరడంతో అధికారులు దిగువకు కూడా నీటిని విడుదల చేశారు. అన్ని జలాశయాలకు పూర్తి స్థాయి నీటిమట్టం చేరింది. మళ్లీ తెలంగాణలో భారీ వర్షాలు నమోదయితే వరద ప్రభావం పెరిగే అవకాశం ఉంది. దాంతో అప్రమత్తమైన వాతావరణ శాఖ ముందస్తుగా హెచ్చరికలు జారీ చేసింది. జలాశయాలు ఉన్న ప్రాంతాల్లోని అధికారులు ఇకపై మరింత అప్రమత్తంగా ఉండనున్నారు.

## ఉపాధి పనికి వెళ్తున్న కూలీలకు.. రూ.2 లక్షల భరోసా..



తెలంగాణ: రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు జీవనోపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ వేతనాన్ని పెంచిన విషయం తెలిసిందే. రూ.300 ఉన్న రోజు వారీ వేతనం దీనిని రూ.307కు పెంచారు. వీటితో పాటు.. కూలీల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా తెలంగాణలో కూడా కూలీలకు ఈ బీమా పథకాన్ని వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

ఈ పథకం కింద కేవలం రూ.20 వార్షిక ప్రీమియంతో నమోదు చేసుకున్న కూలీలు ప్రమాదవశాత్తు మరణించినా, లేదా పూర్తి అంగవైకల్యం కలిగినా రూ.2 లక్షల నష్టపరిహారం అందుతుంది. పాక్షికంగా అంగవైకల్యం కలిగితే రూ. లక్ష పరిహారం అందిస్తారు. ఈ పథకంలో కూలీల పేర్లను నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లకు మార్గదర్శకాలు జారీ చేసింది.

18 నుంచి 70 ఏళ్ల మధ్య వయస్సు వారు ఈ బీమా పథకానికి అర్హులు కాగా.. వ్యక్తిగత ఖాతా ఉన్న జాతీయ బ్యాంకు లేదా పోస్టాఫీసులో తన పేరు నమోదు చేసుకుని, ఆధార్‌తో అనుసంధానం చేయించాలి. బ్యాంకు/పోస్టాఫీసులో ఈ బీమా పథకంలో చేరాలని రాతపూర్వక అభ్యర్థనతోపాటు, ఏటా తమ ఖాతా నుంచి రూ.20 బీమా ప్రీమియంను చెల్లించడానికి అనుమతిస్తూ లేఖ ఇవ్వాలి. ఒకసారి లేఖ ఇస్తే, ప్రతి సంవత్సరం బీమాకు సంబంధించిన ప్రీమియంను బ్యాంక్ లేదా పోస్టాఫీస్ ఆటోమేటిక్‌గా కూలీ ఖాతా నుంచి డెబిట్ చేస్తుంది.

ప్రతీ సంవత్సరం జూన్ ఒకటి నుంచి మే 31 వరకు బీమా అమల్లో ఉంటుంది. వీటి వివరాలను ఉపాధి హామీ సిబ్బందిని అడిగి తెలుసుకోవచ్చు. దరఖాస్తులో వివరాలనరు పూరించి సిబ్బందిక ఇవ్వాల్సి ఉంటుంది. అయితే పేరు నమోదు చేయించుకున్న వారి వివరాలను సిబ్బంది ఆగస్టు 1వ తేదీలోపు రాష్ట్ర కార్యాలయానికి పంపించాల్సిన అవసరం ఉంది.

ఇదిలా ఉండగా.. వేతనదారుల నుంచి అనుమతి పత్రాలు సేకరించి బ్యాంకు/పోస్టాఫీసులకు అందించే కార్యక్రమం జూలై 31వ తేదీలోపు పూర్తి చేయాలి. ఈ చర్యలన్నీ తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లోని ఉపాధి హామీ కూలీలకు ఆర్థిక భద్రతను, సామాజిక భద్రతను పెంపొందించే దిశగా ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నాయనే చెప్పాలి. వేతన పెంపు, బీమా సౌకర్యాలు వారి జీవితాల్లో సానుకూల మార్పును తీసుకురానున్నాయి. ఇటీవల ఉపాధి కూలీల హాజరు విషయంలో జరుగుతున్న అవకతవకల కారణంగా.. ఉదయం , సాయంత్రం ఫొటోలు దిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సిబ్బందిని ఆదేశించింది.

## ముగిసిన జలశక్తి శాఖ సమావేశం..

తెలంగాణ: కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన తెలుగు రాష్ట్రాల ముఖ్యమం త్రుల సమావేశం ఢిల్లీలో జరిగింది. ఆంధ్రప్ర దేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరి–బనకచర్ల అనుసంధానంపై ప్రధానంగా దృష్టి సారించగా.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 13 అంశాలతో తమ డిమాండ్లను కేంద్రం ముందు ఉంచారు. అయితే వీటిలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. అందులో అమరావతిలో కృష్ణా బోర్డు, హైదరాబాద్‌లో గోదావరి బోర్డు ఉండే విధంగా తీర్మానించినట్లు తెలిపారు.

కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ ముగిసింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమం త్రి రేవంత్‌రెడ్డితో కేంద్రమంత్రి సుమారు గంటన్నరపాటు వివిధ కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఏపీ ప్రభుత్వం గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానాన్ని ఏకైక అజెండాగా ప్రతిపాదించగా.. తెలంగాణ ప్రభుత్వం 13 అంశాలతో కూడిన తమ డిమాండ్లను కేంద్రం ముందు ఉంచింది. ఢిల్లీలోని శ్రమశక్తి భవనంలో జరిగిన ఈ సమావేశం ప్రారంభం లో సీఆర్ పాటిల్‌తో పాటు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి పరస్పరం కరచాలనం చేసుకున్నా రు. ఈ భేటీకి ఇరు రాష్ట్రాల నీటి పారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానా యుడు (ఆంధ్రప్రదేశ్), ఉత్తమ్‌కుమార్‌రెడ్డి (తెలంగాణ) , ఇరు రాష్ట్రాల ప్రధాన కార్యద ర్శులు, జలవనరుల శాఖ కార్యదర్శులు, ఉన్నతాధికా రులు, ఇంజినీర్లు హాజరయ్యారు. సమావేశానికి ముందు, ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమతమ అధికారులతో విడిగా సమావేశమై, భేటీలో లేవనెత్తాల్సిన అంశాలు, సాంకేతికంగా ఇవ్వాల్సిన సమాధానాలపై లోతుగా చర్చించారు. దాదాపు గంటన్నరపాటు తమ అధికారిక నివాసాల్లో సమీక్షలు నిర్వహించిన తర్వాతే వారు ఈ కీలక భేటీకి హాజరయ్యారు.

తెలంగాణ ప్రతిపాదనలు.. తెలంగాణ ప్రభుత్వం 13 అంశాలతో కూడిన తమ డిమాండ్లను కేంద్రం ముందుంచింది.

వాటి లో.. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథ కం, డిండి ఎత్తిపోతల పథకానికి తక్షణ అను మతులు ఇవ్వాలి. శ్రీశైలం నుంచి వేరే బేసిన్‌కు ఆంధ్రప్రదేశ్ నీటి తరలింపు పనులను వెంటనే ఆపేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో తెలం గాణ ప్రారంభించిన ప్రాజెక్టులకు సహకరించేలా కృష్ణా ట్రైబ్యునల్ లో మద్దతుగా వాదించేలా ఏపీని ఒప్పించాలి. కృష్ణానదీ జలాలను అక్రమంగా వేరే బేసిన్‌కు తరలించకుండా కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చర్యలు తీసుకునేలా ఆదేశించాలి. టెలిమెట్రీలను ఏర్పాటు చేసేందుకు ఏపీ అంగీకరించాలి. తుంగభద్ర బోర్డు నీటి తరలింపుపై సమగ్ర చర్చ జరపాలి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంపై ఎన్జీటీ (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) ఉత్తర్వులను అమలు చేసే విధంగా కేంద్ర జలశక్తి శాఖ చర్యలు తీసుకోవాలి. ఈ పథకంపై చట్టపరంగానే ముందుకు వెళ్ళాలి. శ్రీశైలం కుడి కాలువ ద్వారా ఎక్కువ నీటి తరలింపును నియంత్రించాలి. శ్రీశైలం ప్రాజెక్టులో కొత్త ప్రాజెక్టులు హంద్రీనీవా, వెలిగొండ, గురు రాఘవేంద్ర నిర్మాణాలను నియంత్రించాలి. శ్రీశైలం డ్యాం సేఫ్టీకి తగిన చర్యలు తీసుకోవాలి. శ్రీశైలం నుంచి నీటి తరలింపు ద్వారా విద్యుత్ ఉత్పత్తికి తీవ్ర విఘాతం కలుగుతోందిబీ దీనిని అడ్డుకోవాలి. పోలవరం ప్రాజెక్టు తరహాలోనే ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలి. ఇచ్చంపల్లి నుంచి కావేరికి గోదావరి జలాల తరలింపునకు మేము సిద్ధం, అందులో 200 టీఎంసీల నీటిని వాడుకునేందుకు అనుమతులు ఇవ్వాలి. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలి. ప్రాణహిత–చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు ఏఐబీపీ కింద నిధులు ఇవ్వాలి. మహారాష్ట్ర ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వమే చర్చలు జరిపి తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి సహకరించాలి. ఇటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం సింగిల్ పాయింట్ అజెండాను ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు లక్ష్యాలను నివేదిక రూపంలో సమర్పించింది.

ఈ సమావేశం అనంతరం ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. సమావేశంలో ప్రధానంగా గోదావరి, కృష్ణా నదుల నీటి పంపిణీతో పాటు అనేక జల వివాదాలపై లోతైన చర్చ జరిగినట్లు ఆయన వెల్లడించారు. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. అందులో ముఖ్యమైనది కృష్ణా బోర్డును అమరావతిలో, గోదావరి బోర్డును హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలనే తీర్మానం. అలాగే.. నదులు, బనకచర్లపై ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అది కూడా జులై 21లోపే ఏర్పాటు చేయనున్నా రు. అంతేకాకుండా.. రిజర్వాయర్ల నుంచి కాలువల్లోకి నీరు వెళ్లే చోట్ల టెలిమెట్రీలను ఏర్పాటు చేయడానికి ఇరు రాష్ట్రాలు అంగీకరించినట్లు తెలిపారు. మొత్తం ఈ బేటీలో ఏపీ ప్రతిపాది ంచిన పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుతో పాటు తెలంగాణ ప్రతిపాదించిన 13 అంశాల్లో 10 అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

## రైతులకు భారీ ఆదాయం వచ్చే విధంగా..

తెలంగాణ: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. దీనిలో భాగంగానే పంట పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి ఎకరాకు రూ.12 వేలు అందిస్తున్న ప్రభుత్వం.. రైతుబీమా, ఫసల్ బీమా యోజన వంటి పథకాలను కూడా అమలు చేస్తోంది. తాజాగా రైతుల ఆదాయం పెంచేందుకు మంత్రి తుమ్మల కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలోని ప్రతీ జిల్లాలో ఒకటి చొప్పున పామాయిల్ పరిశ్రమను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో రైతుల ఆదాయాన్ని పెంచేం దుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ.. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నా మని ఆయన ఉద్ఘాటించారు. రైతులకు అధిక ఆదాయం వచ్చే పంటలను ఎంచుకోవాలని సూచించిన ఆయన, రాష్ట్రంలో జిల్లాకో పామాయిల్ పరిశ్రమ ఏర్పాటు చేయబో తున్నట్లు ప్రకటించారు. పెద్దపల్లిలో జరిగిన ఇందిరాశక్తి సంబరాల సభలో మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్కతో కలిసి పాల్గొన్న తుమ్మల, మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇళ్లు, రేషన్ కార్డులు మహిళల పేరు మీదే అందిస్తున్నామని తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు తీసుకుంది. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ. 21 వేల కోట్లు జమ చేశామని తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. అంతేకాకుండా, రైతు భరోసా పథకం కింద కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపర చడంలో ప్రభుత్వం నిబద్ధతను చాటుకుందన్నారు. రైతులు అధిక ఆదాయం వచ్చే పంటలపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురంలో నిర్వహించిన 'మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్' ప్రారంభోత్సవంలో కూడా సూచించారు. ఆయిల్ పామ్ సాగు విషయంలో రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు.

# ఏ క్షణమైనా ఎన్నికలు.. ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం..



తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల ఖరారుతో ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతోంది. హైకోర్టు ఆదేశాలతో సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీకి సంబంధించి ఐదు విడతల్లో ఎన్నికలు నిర్వహించేం దుకు ఎన్నికల సంఘం యోచిస్తున్నట్లు సమాచారం. మరి గ్రామీణ రాజకీయాల్లో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో వేచి చూడాల్సిందే..

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా.. జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేసింది. మొత్తం 566 ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు, అలాగే రాష్ట్రవ్యాప్తంగా 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఏ క్షణంలోనైనా జరగవచ్చునే సంకేతాలను వెలువడుతున్నాయి. ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలని తెలంగాణ ప్రభుత్వం పంచాయితీ రాజ్ శాఖను ఆదేశించింది. ఎన్నికలకు అవసరమయ్యే సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని కూడా నిర్దేశించింది.

సెప్టెంబర్ 30వ తేదీలోగా తెలంగాణలో స్థానిక ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఇటీవల హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ఏర్పాట్లను వేగవంతం చేసింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అవసరమైన ఆర్డినెన్స్‌ను సిద్ధం చేసి ఇప్పటికే గవర్నర్‌కు పంపింది. గవర్నర్ ఆమోదం లభించిన వెంటనే రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు అధికారికంగా తెరలేవనుంది. రాష్ట్రంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను ఐదు విడతల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. వర్షాకాలం, శాంతిభద్రతల పరిస్థితి, గిరిజన ప్రాంతాలకు పోలింగ్ సిబ్బంది రవాణా, పోలింగ్ మెటీరియల్ తరలింపు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 2019లో ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించగా, అప్పుడు వేసవి కావడంతో అది సాధ్యమైంది.

అయితే.. ఇప్పుడు వర్షకాలం కావడం, దానివల్ల ఎదురయ్యే ఇబ్బందులను అంచనా వేసి ఈసారి ఐదు విడతల్లో నిర్వహించేందుకు ప్రణాళికలు రచిస్తున్నా రు. ప్రభుత్వం రిజర్వేషన్ల సమాచారాన్ని అందించిన వెంటనే ఎన్నికలకు సిద్ధమయ్యేందుకు కసరత్తు జరుగుతోంది. పోలింగ్ స్టేషన్లు, ఓటరు జాబితాను ఎన్నికల కమిషన్ అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. ఐదు విడతల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల పోలింగ్ సిబ్బంది, పోలీసుల తరలింపు సులువు అవుతుందని, పర్యవేక్షణలోనూ ఎలాంటి ఇబ్బందులు ఉండవని భావిస్తున్నారు. వర్షాల వల్ల రవాణాకు, ఓటింగ్‌కు ఆటంకం కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయానికి వచ్చారు.

ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన ప్పటి నుంచి పోలింగ్ వరకు మధ్య ప్రక్రియను పూర్తి చేయడానికి దాదాపు 15 రోజుల సమయం అవసరం. 2019 ఎన్నికల సమయంలో ఒక్కో దశకు నాలుగు రోజుల విరామం ఇవ్వగా, ఈసారి రెండు నుంచి మూడు రోజులు మాత్రమే ఇవ్వాలని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వం రిజర్వేషన్ల సమాచారం అందించిన తర్వాత, పోలీసు అధికారులతో సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటారు. మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ రెండు ఎన్నికలకు ఒకే రోజు పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ ఎన్నికలు రాష్ట్రంలో గ్రామీణ, మండల స్థాయిలో కొత్త నాయకత్వాన్ని ఎన్నుకోవడానికి మార్గం సుగమం చేయనున్నాయి.

## ప్రతీ మహిళకు ఉచితంగా రెండు చీరలు..

తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారతకు కృషి చేస్తున్న ప్రభుత్వం, ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడానికి కీలక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో.. దసరా, దీపావళి పండుగల సందర్భంగా మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని మంత్రి సీతక్క వెల్లడించారు. ఒక్కొక్కరికి రెండు చొప్పున చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఇప్పటికే కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బృహత్తర కార్యక్రమం కోసం దాదాపు 65 లక్షల మంది మహిళలకు 1.30 కోట్ల చీరలు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. ఈ భారీ సంఖ్యలో చీరల తయారీని సిరిసిల్లలోని పవర్‌లూమ్ కార్మికులకే అప్పగించినట్లు సమాచారం.



ఇది సిరిసిల్ల కార్మికులకు పెద్ద ఎత్తున ఉపాధిని కల్పించడమే కాకుండా.. స్థానిక చేనేత రంగానికి ఊతమిస్తుంది. అధికారులు అంచనా ప్రకారం.. ఈ 1.30 కోట్ల చీరలకు సుమారు 4 కోట్ల మీటర్ల వస్త్రం అవసరం అవుతుంది. ప్రస్తుతం.. కోటి మీటర్ల వస్త్రం ఇప్పటికే తయారై ప్రాసెసింగ్‌కు సిద్ధంగా ఉంది. మిగిలిన చీరల తయారీ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. సిరిసిల్లలో రోజుకు సుమారు 5 వేల మంది పవర్‌లూమ్ కార్మికులు ఈ ప్రాజెక్ట్‌పై పనిచేస్తున్నట్లు తెలిసింది. పండుగలకు ముందే మహిళలందరికీ నాణ్యమైన చీరలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తోంది.

మంత్రి సీతక్క ప్రకటన ప్రకారం.. స్వయం సహాయక సంఘాలలో సభ్యత్వం కోసం 15 ఏళ్లు నిండిన మహిళలందరూ అర్హులు. అంతేకాకుండా.. 60 ఏళ్లు దాటిన మహిళలు కూడా ఈ సంఘాలలో కొనసాగేలా చూడాలని ఆమె సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 67 లక్షల మందికి పైగా మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారు. వీరంతా ఐక్యంగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. తద్వారా సంఘాలు మరింత పటిష్టంగా పనిచేయడానికి వీలుంటుంది.

పెద్దపల్లిలో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్న మంత్రి సీతక్క.. మహిళలు కేవలం గృహిణులుగానే కాకుండా, వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. స్వయం సహాయక సంఘాలు ఆర్థిక స్వయం సమృద్ధిని సాధించడానికి ఒక వేదికగా ఉపయోగపడతాయని ఆమె చెప్పారు. ఈ సంఘాల ద్వారా మహిళలు చిన్నపాటి వ్యాపారాలు ప్రారంభించడానికి.. నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, బ్యాంకుల నుంచి రుణాలను సులభంగా పొందడానికి అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమాలు మహిళల వ్యక్తిగత అభివృద్ధికి, కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుదలకు దోహదపడతాయి.

ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది. ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం వంటివి ఇప్పటికే అమలులో ఉన్నాయి. ఉచిత చీరల పంపిణీతో పాటు, స్వయం సహాయక సంఘాల బలోపేతం ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ఇది గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మహిళలకు నూతన అవకాశాలను కల్పించి, వారిని సమాజంలో మరింత క్రియాశీలంగా మారుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## ఇక నుంచి పగలు కూడా..

తెలంగాణ: మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్) వల్ల భారీ ప్రమాదాలు, తీవ్ర అనర్థాలు జరుగుతాయి. ఇది నడిపే వ్యక్తి ప్రాణాలకే కాదు.. రోడ్డుపై ఉన్న అమాయకుల ప్రాణాలకు కూడా పెద్ద ముప్పు. మద్యం మత్తులో వాహనం నడపడం వల్ల సరైన నిర్ణయాలు తీసుకోలేరు.. దృష్టి మందగి స్తుంది.. వేగంపై అదుపు కోల్పోతారు. దీనివల్ల ప్రమాదాలు పెరిగి.. ప్రాణ నష్టం, తీవ్ర గాయాలు, ఆస్తుల విధ్వంసం జరుగుతాయి. ఇలాంటి అనర్థాలను అరికట్టడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగానే.. హైదరాబాద్‌లో ట్రాఫిక్ పోలీసులు వాహనదారుల కు షాకిచ్చేందుకు సిద్ధమవుతున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత వేగవంతం చేసి.. ఎనీటైమ్.. ఎనీవేర్ అన్నట్లుగా తనిఖీలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. సిటీ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయెల్ డేవిస్ ఈ విషయాన్ని వెల్లడించారు.

సాధారణంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు వారాంతాల్లో.. రాత్రి వేళల్లో మాత్రమే జరుగుతాయని ప్రజలు భావిస్తారు. అయితే.. ఇకపై పగటిపూట కూడా ఆకస్మిక తనిఖీలు (సర్ప్రైజ్ డే డ్రంక్ అండ్ డ్రైవ్) నిర్వహిస్తామని సీపీ తెలిపారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుందని రాత్రుల్లో తనిఖీలు చేస్తామని.. కానీ ఇప్పుడు పగటిపూట కూడా ప్రమాదాలను తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

జూన్ నెలలో నిర్వహించిన తనిఖీల్లో 35 మంది స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టపగలు మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడటం పోలీసులను ఆందోళనకు గురిచేసింది. బస్సు, వ్యాన్, ఆటో డ్రైవర్లు ఉదయం వేళల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని గుర్తించారు. ఇకనుంచి అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొన్ని ప్రాంతాల్లో పగటిపూట ట్రాఫిక్ జామ్ సమస్యలు లేకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నట్లు కూడా తెలిపారు.

ట్రాఫిక్ పోలీసులు మైనర్ల డ్రైవింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. మైనర్లు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. ఇప్పటివరకు మొత్తం 4500 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసినట్లు.. 2800 వాహనాల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని రవాణా శాఖ అధికారులకు సమాచారం పంపినట్లు తెలిపారు. అందులో 863 వాహనాల రిజిస్ట్రేషన్లు ఇప్పటికే రద్దు అయ్యాయి. మైనర్లు డ్రైవింగ్‌లో పట్టుబడితే వారికి 25 ఏళ్ల వరకు లైసెన్స్ రాకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాల తో పాటు ఎదుటి వారి ప్రాణాలకు కూడా ముప్పు ఉంటుందని.. అందుకే బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీపీ జోయెల్ డేవిస్ ప్రజలకు సూచించారు. నిబంధనలు పాటించి, సురక్షిత ప్రయాణానికి సహకరించాలని కోరారు.

# ఓటిటికి రెడీ అవుతున్న తమ్ముడు



వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న నితిన్.. ఈసారి కెరీర్‌లో నిలబడాలంటే ఖచ్చితంగా హిట్ కొట్టాలనే ఉద్దేశంతో 'తమ్ముడు' సినిమాకు ఓకే చెప్పారు. కానీ దర్శకుడు వేణు శ్రీరామ్ తెరకెక్కించిన ఈ మూవీ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. వర్ష బొల్లమ్మ - సప్తమి గౌడ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం, జూలై 4న థియేటర్లలో విడుదలై మిక్స్డ్ టాక్‌తో కలెక్షన్ల పరంగా బలహీనపడింది. ఈ మూవీతో హిట్ కొట్టాలని అనుకున్న నితిన్ కలలు కల్లలయ్యాయి. బాక్సాఫీస్ జర్నీ ప్రారంభించినప్పటి నుంచి ఒక్కసారి కూడా ఈ చిత్రం పాజిటివ్ రిజల్ట్ చూపించలేకపోయింది. కీలకమైన వీకెండ్‌లోనూ కనీస కలెక్షన్ కూడా రాలేదు. దీంతో, చిత్రబృందం త్వరగానే ఓటీటీ రిలీజ్‌కు మారుతున్నట్లు- తెలుస్తోంది.

ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఆగస్టు 1 నుంచి స్ట్రీమింగ్ కి వచ్చేస్తుందని తెలుస్తుంది.



# తల్లిదండ్రులైన కియారా, సిద్దార్ధ దంపతులు

బాలీవుడ్ స్టార్ కపుల్ కియారా అద్వానీ మరియు సిద్ధార్థ్ మల్హోత్రా దంపతులు



తల్లిదండ్రులయ్యారు. మంగళవారం రాత్రి నటి కియారా అద్వానీ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ముంబైలోని హెచ్.ఎన్. రిలయన్స్ ఆసుపత్రిలో కియారా ప్రసవించినట్లు బాలీవుడ్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు- వైద్యులు తెలిపారు. ఇక కియారా, సిద్ధార్థ్ తల్లిదండ్రులు అవ్వడంతో వారికి బాలీవుడ్ ప్రముఖులతో పాటు సన్నిహితులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాము తల్లిదండ్రులైన విషయాన్ని కియారా-సిద్ధార్థ్‌లు సోషల్ మీడియాలో తెలుపుతూ.. మా హృదయాలు ఆనందంతో నిండిపోయాయి, మా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. మాకు ఒక ఆడపిల్ల పుట్టింది, ఇది నిజంగా దేవుడిచ్చిన వరం అంటూ ఈ జంట రాసుకొచ్చింది. 'షేర్షా' సినిమా టైంలో ప్రేమలో పడిన ఈ జంట 2023 ఫిబ్రవరిలో పెళ్లి చేసుకుంది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి 28న తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు-

కియారాతో పాటు- సిద్ధార్థ్ మల్హోత్రా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. సినిమాల విషయానికి వస్తే.. కియారా ప్రస్తుతం హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో వస్తున్న వార్ 2 చిత్రంలో నటిస్తుంది. సిద్ధార్థ్ మల్హోత్రా జాన్వీ కపూర్‌తో కలిసి పరమ్ సుందరి అనే సినిమాలో నటిస్తున్నాడు.

## వైరల్ వయ్యారితో మరోసారి దేవి మ్యాజిక్!



టాలీవుడ్‌లో మ్యూజికల్ హిట్స్ అంటే ఎక్కువగా గుర్తొచ్చే మ్యూజిక్ డైరెక్టర్స్ లలో దేవి శ్రీ ప్రసాద్ పేరు టాప్ లిస్టులో ఉంటుంది. ఎన్నో బ్లాక్‌బస్టర్ ఆల్బమ్స్ తో ప్రేక్షకుల మన్ననలు పొందిన రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ తాజాగా "జూనియర్" సినిమాలోని "వైరల్ వయ్యారి" పాటతో మరోసారి తన టాలెంట్‌ను నిరూపించుకున్నాడు. కొత్త హీరో కిరీటి రెడ్డి, శ్రీలీల జంటగా నటిస్తున్న ఈ సినిమాలో.. ఈ మెలోడియస్ అండ్ మాస్ మిక్స్ చేసిన పాట హిట్ అయి, ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ పాటకు రీల్స్ మోత మొదలైపోయింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేకుండా వయ్యారి పాట ప్రతి ఫోన్‌లో వినిపిస్తోంది. డీఎస్పీ కంపోజ్ చేసిన మ్యూజిక్ మాత్రమే కాదు, క్యాచీ లిరిక్స్ కూడా ట్రెండ్ అవుతున్నాయి. సంగీత ప్రవాహానికి తోడు, శ్రీలీల ఎక్స్‌ప్రెషన్స్, కిరీటి ఎనర్జీ పాటను మరింత ప్రత్యేకంగా మారుస్తున్నాయి. ఈ పాట ప్రత్యేకత ఏమిటంటే.. కొత్త హీరో కోసం డీఎస్పీ వేసిన సంగీతం ఇది. స్టార్ హీరో లేకపోయినా.. అలాంటి హై ఎనర్జీ సాంగ్ ఇవ్వగల శక్తి డీఎస్పీకే సాధ్యమవుతుంది. తను చేసే ప్రతీ పనిలోనూ డెడికేషన్, కష్టపడే పనితనం కనిపిస్తాయి. అందుకే చిన్న సినిమాగా స్టార్ట్ అయిన "జూనియర్" మూవీకి నేషనల్ లెవెల్ రీచ్ వచ్చింది. ఇటీవల కాలంలో పుష్ప 2, తండేల్, కుబేరా సినిమాలకి సంగీతం అందించిన డీఎస్పీ.. ఇప్పుడు "జూనియర్" పాటతో మరో మ్యూజిక్ సంచలనం నమోదు చేశాడు. ఆయన్ని ఎందుకు హిట్ మెషీన్ అంటారో మరోసారి రుజువైంది. పాటలతో సినిమాల రేంజ్‌ను పెంచగల సత్తా ఉన్న మ్యూజిక్ డైరెక్టర్ అని చెప్పకనే చెప్పాలి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పాటకు డ్యాన్స్ చేసే సెలబ్రిటీలు, ఫ్యాన్స్ వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఇక డీఎస్పీ చేసిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా సినిమాలో హైలైట్ అయ్యే అవకాశం ఉంది. "కుబేరా" టీజర్‌లో వినిపించిన బీజీఎమ్ ఇప్పటికే ప్రేక్షకులను ఫిదా చేసింది. అలాగే "వైరల్ వయ్యారి" పాట సినిమా రిలీజ్‌కి ముందు ఓ స్పెషల్




# ఆగస్ట్‌లో రాజాసాబ్ ఫస్ట్ సింగిల్

ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ప్రభాస్‌కి ఉన్న స్థానం ప్రత్యేకమైనది. 'బాహుబలి' తర్వాత ఆయన సెలబ్రిటీ- స్టేటస్ అంతర్జాతీయంగా పెరిగింది. దీంతో ఆయన ప్రతి సినిమా మీదా అభిమానుల్లో, ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన అంచనాలు నెలకొంటున్నాయి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న మాస్ ఎంటర్-టైనర్ 'ది రాజా సాబ్' మూవీ కోసం ప్రేక్షకులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ నుండి రీసెంట్‌గా విడుదలైన టీజర్‌లో ప్రభాస్ విభిన్న లుక్స్‌తో, కామెడీ, హీరోయిజం రెండు చూపించి అంచనాలు రెట్టింపు చేశాడు. మారుతి ప్రభాస్‌తో ఏదో అద్భుతం చేస్తున్నాడు అని క్లియర్‌గా అర్థం అవుతుంది. ఇందులో మాళవిక మోహన్, నిధి అగర్వాల్,రిద్ధి కుమార్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. కాగా ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా, తాజాగా ఈ మూవీ నుంచి ఇప్పుడు మరో ఆసక్తికర అప్‌డేట్ బయటికి వచ్చింది. అదే ఫస్ట్ సింగిల్ గురించి. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, 'ది రాజా సాబ్' నుంచి ఫస్ట్ సింగిల్‌ను ఆగస్ట్ మొదటి వారంలో విడుదల చేయాలని చిత్రబృందం భావిస్తోంది. ఇది ప్రభాస్ పైనే డిజైన్ చేసిన సోలో మాస్ సాంగ్ అని సమాచారం. ప్రస్తుత టాలీవుడ్ ట్రెండ్‌ను బట్టి చూస్తే, థమన్ సాగే మాస్ బీట్, విజువల్స్‌తో ఈ పాటకు మంచి వర్షన్ వచ్చే అవకాశం ఉందట. ఇటీ-వలే విడుదలైన టీజర్‌కి మాస్ రెస్పాన్స్ రాగా, థమన్ అందించిన మ్యూజిక్‌కి ప్రత్యేకంగా ప్రశంసలు లభించాయి. ఇదే ఊపులో, తాజాగా వినిపిస్తున్న బజ్ ప్రకారం ప్రభాస్‌పై ప్రత్యేకంగా తెరకెక్కిన సోలో సాంగ్‌కు కూడా, తన మాస్ మేజిక్‌ని చూపించబోతున్నారట.

## ఏ సినిమాలో నటించకున్నా హిట్ కొట్టబోతున్నా బాహుబలి రీ రిలీజ్ పై రానా వ్యాఖ్య



రాజమౌళి సృష్టించిన కళాఖండం బాహుబలి మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అక్టోబర్ 31న దీన్ని ప్రేక్షకుల ముందుకు తెస్తున్నారు. అయితే రెండు పార్టులను కలిపి ఒకే దాంట్లో చూపిస్తామని ఇప్పటికే రాజమౌళి ప్రకటించారు. రెండు పార్టులు అంటే రన్ టైమ్ భారీగా ఉంటుందనే ప్రచారం మొదలైంది. కొందరేమో 5 గంటలు ఉంటుందని.. ఇంకొందరేమో 4 గంటలకు పైగా ఉంటుందని పోస్టులు పెడుతున్నారు. మరీ అన్ని గంటలు అంటే థియేటర్లలో ప్రేక్షకులు చూస్తారా అంటూ నెగెటివ్ టాక్ స్ప్రెడ్ అవుతోంది. ఈ టైమ్ లో హీరో రానా స్పందించారు. ఆయన నిర్మాతగా వ్యవహరించిన 'కొత్తపల్లిలో ఒకరోజు' మూవీ 18న రిలీజ్ కాబోతోంది. రానా వరుసగా ప్రమోషన్లలో పాల్గొంటున్నాడు.ఓ ఇంటర్వ్యూలో బాహుబలి రన్ -టైమ్ గురించి ప్రశ్న ఎదురవగా స్పందించాడు.



# రవితేజకు పితృవియోగం


### రాజగోపాల్ మృతికి పలువురు సంతాపం

టాలీవుడ్‌లో మరో విషాదం నెలకొంది. మాస్ మహారాజా రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు (90) మంగళ వారం రాత్రి కన్నుమూశారు. గత కొంత కాలంగా వయో భారం, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన హైదరాబాదులోని రవితేజ నివాసంలో తుది శ్వాస విడిచారు. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు వారి కుటుంబ సభ్యులకు సోషల్ మీడియా ద్వారా తమ సంతాపం తెలిపారు. రవితేజ తండ్రి భూపతి రాజు రాజగోపాల్ వృత్తి రీత్యా ఫార్మసిస్ట్ గా పని చేసేవారు. ఈ నేపథ్యంలో ఆయన పలు ప్రాంతాలలో ఉద్యోగం చేయాల్సి రావడంతో తాను అనేక ప్రాంతాలు చిన్నప్పుడే తిరగాల్సి వచ్చిందని రవితేజ పలు సందర్భాలలో పంచుకున్నారు. అలా అనేక ప్రాంతాలలో పనిచేస్తూ రావడంతోనే రవితేజకు అనేక యాసలు ఒంటబట్టాయని కూడా సన్నిహితులు చెబుతూ ఉంటారు.

ఇక రాజగోపాల్ రాజుకు ముగ్గురు కుమారులు రవితేజ, రఘు, భరత్ రాజు. ఇక భూపతి రాజు రాజగోపాల్ రాజు స్వగ్రామం ఆంధ్ర ప్రదేశ్ లోని జగ్గంపేట. మెగాస్టార్ చిరంజీవి సహా చాలా మంది ప్రముఖులు రవితేజ తండ్రి మృతికి సంతాపం తెలియ జేస్తున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా.. సోదరుడు రవి తేజ తండ్రి రాజ గోపాల్ రాజు గారి మరణవార్త విని చాలా బాధపడ్డాను. ఆయన్ని ఆఖరిసారిగా వాల్తేర్ వీరయ్య సెట్లో కలిశాను. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి నా హృదయ పూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను.


# వార్-2పై పెరుగుతున్న అంచనాలు

### డిఫరెంట్ రోల్‌తో ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ




ఆడియన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2'. 2019లో హృతిక్ రోషన్, -టైగర్ ష్రాఫ్ కాంబినేషన్‌లో వచ్చిన మూవీ భారీ హిట్ అయ్యింది. అదే సిరీస్‌కు ఇది సీక్వెల్. ఈసారి కథ మరింత ఇంటెన్స్‌గా ఉండబోతుందన్న అంచనాలు ఉన్నాయి. హృతిక్ మళ్లీ రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించబోతుండగా, ఎన్టీఆర్ తొలిసారిగా హిందీ లో పెద్ద స్కోప్ ఉన్న ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా, అలాగే, యష్ రాజ్ ఫిలిమ్స్ అధినేత ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇక కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ నుంచి, అభిమానుల ఎదురు చూపులకు చెక్ పెడుతూ తాజాగా మరో ఆసక్తికర అప్‌డేట్ వచ్చేసింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి కౌంట్‌డౌన్ పోస్టర్ విడుదలై బజ్ పెంచింది. తాజాగా విడుదలైన ఈ కౌంట్‌డౌన్ పోస్టర్‌లో ఎన్టీఆర్ పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. మాస్క్‌తో, టెన్నింగ్ గ్లాస్‌లు ధరించి, బ్లాక్ గేర్‌లో కనిపించిన ఎన్టీఆర్ లుక్ ఫ్యాన్స్‌కి ఫుల్ మాస్ హై ఇచ్చింది. ఆయన ఎక్స్ వేదికగా ఈ పోస్టర్‌ను పంచుకోవడం కూడా మరో హైలైట్. ఇక అభిమానులు 'విలన్ అయినా వీర్‌గా ఉన్నాడు', 'డార్క్ షేడ్స్‌లో ఎన్టీఆర్ ఓ రేంజ్' అంటూ కామెంట్లతో సోషల్ మీడియాలో ముంచెత్తుతున్నారు.

# వోడ్కా బాటిల్‌తో రకుల్ లవ్ షురూ!



'కెరటం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన రకుల్ ప్రీత్ సింగ్ లక్కీగా 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' సినిమాతో విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమా తర్వాత రకుల్ ప్రీత్ సింగ్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. తక్కువ సమయంలోనే టాలీవుడ్ స్టార్ హీరోలందరితోనూ సినిమాలు చేసింది. తెలుగులో ఒకానొక సమయంలో మహేష్ బాబు వంటి స్టార్ హీరో సినిమాకు డేట్లు ఇవ్వలేక పోయింది. మహేష్ బాబుతో ఈమె బ్రహ్మోత్సవం సినిమాలు చేయాల్సి ఉండగా డేట్లు లేకపోవడంతో ఆ సినిమా నుంచి తప్పుకుందని టాక్. మహేష్ బాబుతో ఆ తర్వాత స్పైడర్ సినిమాను చేసిన విషయం తెల్సిందే. ఇలా ఎంతో మంది టాలీవుడ్ స్టార్ హీరోలతో సినిమాలు చేసింది. టాలీవుడ్‌లో దాదాపు ఐదేళ్ల పాటు బిజీ బిజీగా గడిపిన రకుల్ ప్రీత్ సింగ్ మెల్ల మెల్లగా ప్రాభవం కోల్పోతూ వచ్చింది. ఒకసారి నటించిన హీరోలు మరోసారి ఈమెతో నటించేందుకు ఆసక్తి చూపించక పోవడంతో టాలీవుడ్‌లో ఆఫర్లు తగ్గాయి. ఆ సమయంలో లక్కీగా బాలీవుడ్ నుంచి పిలుపు వచ్చింది. తక్కువ సమయంలోనే బాలీవుడ్‌లో ఎక్కువ సినిమాలు చేసింది. అయితే అక్కడ కూడా ఆశించిన స్థాయిలో విజయాలను సొంతం చేసుకోలేక పోయింది. రెండేళ్ల పాటు బాలీవుడ్‌లో సినిమాలు చేసిన రకుల్ ప్రీత్ సింగ్ అక్కడ కూడా ఆఫర్లు లేకపోవడంతో ప్రస్తుతం అవకాశాల కోసం వెతుక్కుంటోంది. తాజాగా ఈమె ఫరాఖాన్ షో లో పాల్గొంది. ఆ సమయంలో జాకీ భగ్నానీతో ప్రేమ గురించి చెప్పుకొచ్చింది. గత సంవత్సరం జాకీ భగ్నానీతో రకుల్ ప్రీత్ సింగ్ పెళ్లి జరిగింది. వీరిద్దరి మధ్య పరిచయం ఎప్పుడు ఏర్పడింది, వీరి ప్రేమ ఎప్పటి నుంచి సాగుతుంది అంటూ చాలా మందిలో ప్రశ్నలు ఉన్నాయి. వాటన్నింటికి ఫరాఖాన్ కుకింగ్ వ్లాగ్ సందర్భంగా రకుల్ ప్రీత్ సింగ్ చెప్పుకొచ్చింది. రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ... కోవిడ్ 19 లాక్డౌన్ సమయంలో మొదటి సారి జాకీని కలిసినట్లు ఆమె చెప్పుకొచ్చింది. ఆ రోజు తన సోదరుడి పుట్టిన రోజు కావడంతో పార్టీ కోసం కజిన్స్ అంతా వోడ్కా బాటిల్ కోసం వెతికాం. ఆ సమయంలో అందరం కరోనా కారణంగా పీపీఈ కిట్లను ధరించి ఉన్నాం. అప్పుడే జాకీ ఇంటికి చేరుకున్నాం. ఆ సమయంలో కనీసం షేక్ హ్యాండ్ ఇచ్చే పరిస్థితి కూడా లేదు. జాకీ ఇంట్లో ఉన్న వోడ్కా బాటిల్‌ను కూడా శానిటైజ్ చేసి తీసుకున్నామని రకుల్ నవ్వింది. అదే సమయంలో నా వద్ద ఉన్న వోడ్కా బాటిల్‌ను వాళ్లు తీసుకున్నారు. కానీ వారు నన్ను పార్టీకి పిలవలేదు అని నవ్వుతూ అన్నాడు. కొన్ని రోజుల తర్వాత రకుల్, ఆమె సోదరుడు మరోసారి జాకీ భగ్నానీ ఇంటికి వెళ్లారు. అప్పుడు జాకీ తన ఇంట్లో వండిన ఫుడ్‌ను సర్వ్ చేశాడట. అలా ఇద్దరి మధ్య వోడ్కా బాటిల్ కారణంగా పరిచయం అయిందని, ఆ తర్వాత పరిచయం స్నేహంగా మారిందని, ఆ స్నేహంను ప్రేమగా మార్చుకున్నట్లు రకుల్, జాకీ భగ్నాని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం వైవాహిక జీవితాన్ని వీరిద్దరూ ఎంజాయ్ చేస్తున్నారు. సినిమాల్లో ఆఫర్ల కోసం ఎదురు చూస్తూనే ఈ అమ్మడు సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,